RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -245 పేజీలు - 08 వెల - 04/- మంగళవారం 8 జూలై 2025

# టెక్నాలజీతో జీరో క్రైమ్ రేట్ సాధించాలి

## రియల్ టైమ్ గవర్నెన్స్ పై సీఎం చంద్రబాబు సమీక్ష

## క్రైమ్ హాట్ స్పాట్స్‌పై సీసీ కెమెరాలతో నిరంతర నిఘా

## ప్రభుత్వ రికార్డుల భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ

## పిడుగులు పడే ప్రదేశంలో ముందుగానే సైరన్ హెచ్చరికలు



అమరావతి, **జూలై7 ఆంధ్ర ప్రగతి**
టెక్నాలజీని వినియోగించుకుని జీరో క్రైమ్ రేట్ స్టేట్ గా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. సాంకేతికత వినియోగించుకుని శాంతి భద్రతల పర్యవేక్షణలో ఆంధ్రప్రదేశ్ ను ఓ మోడల్ రాష్ట్రంగా మార్చాలని స్పష్టం చేశారు. సోమవారం నాడు ఏపీ సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్సుపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. సీసీ కెమెరాలతో క్రైమ్ హాట్ స్పాట్లపై నిరంతరం నిఘా పెట్టి నేరాల నియంత్రణ చేయాలన్నారు. దీంతో పాటు ప్రైవేటు సీసీ కెమెరాల ఫుటేజి వ్యవహారంలోనూ నిబంధనలు మార్చేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. నేరాల నియంత్రణకు ప్రైవేటు కెమెరాలను కూడా వినియోగించుకునేలా చూడాలని స్పష్టం చేశారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడే వారి విషయంలో టెక్నాలజీని మరింతగా ఉపయోగించుకోవాలన్నారు. కొందరు తెలివిగా నేరాలు చేసి.. దాన్ని ప్రభుత్వంపై నెడుతున్నారని.. పోలీసులకు సహకరించని వ్యక్తులు, నేతల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు సూచించారు.

# బ్రిక్స్ అనుకూల దేశాలపై ట్రంప్ టారిఫ్‌లు




- బ్రిక్స్ అనుకూల దేశాలపై 10 శాతం అదనపు టారిఫ్‌లు: ట్రంప్
- బ్రిక్స్ దేశాలు అమెరికా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నాయని ఆరోపణ
- సోషల్ మీడియా ద్వారా సంచలన ప్రకటన చేసిన ట్రంప్
- ఏకపక్ష సుంకాలపై బ్రిక్స్ దేశాల తీవ్ర ఆందోళన
- బ్రెజిల్‌లో జరుగుతున్న బ్రిక్స్ సదస్సు వేళ కీలక పరిణామం

**జూలై7 ఆంధ్ర ప్రగతి**
అమెరికా, బ్రిక్స్ దేశాల మధ్య వాణిజ్య యుద్ధం మరింత తీవ్ర రూపం దాల్చింది. బ్రిక్స్ కూటమి అనుసరిస్తున్న అమెరికా వ్యతిరేక విధానాలకు మద్దతిచ్చే ఏ దేశంపైన అయినా అదనంగా 10 శాతం సుంకాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఈ విధానంలో ఎలాంటి మినహాయింపులు ఉండవని ఆయన స్పష్టం చేశారు. మిగతాది 2లో...

# అమరావతిలో దేశంలోనే అతిపెద్ద క్వాంటమ్ టెస్ట్ బెడ్


## గేట్ వే హబ్‌గా అమరావతి అభివృద్ధికి ఏపీ ప్రభుత్వ ఆమోదం

## క్వాంటమ్ వ్యాలీ డిక్లరేషన్‌కు గ్రీన్ సిగ్నల్

## కీలక ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

## ఏడాదిలోగా అమరావతిలో 'క్యూ-చిప్-ఇన్'

2లో



# సచివాలయాల్లోనే వారసత్వ ఆస్తుల రిజిస్ట్రేషన్.. త్వరలో అమలులోకి!

అమరావతి, **జూలై7 ఆంధ్ర ప్రగతి**
ఆంధ్రప్రదేశ్‌లో వారసత్వంగా సంక్రమించిన భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత సులభతరం చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఆస్తుల రిజిస్ట్రేషన్ కోసం వారసులు తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా తమ గ్రామ/వార్డు సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు కల్పించనుంది. ఈ మేరకు ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జరిపిన సమీక్షా సమావేశంలో ఆదేశాలు జారీ చేశారు.
అంతేకాదు, రిజిస్ట్రేషన్ కింద నామమాత్రపు ఫీజు వసూలు చేయాలని నిర్ణయించారు. మార్కెట్ విలువ ప్రకారం ఆస్తి విలువ రూ.10 లక్షల లోపు ఉంటే కేవలం రూ.100, అంతకు మించి ఉంటే రూ.1000 స్టాంపు డ్యూటీగా చెల్లిస్తే సరిపోతుంది. యజమాని మరణ ధ్రువీకరణ పత్రం, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్‌తో పాటు వారసులందరూ ఏకాభిప్రాయంతో రాతపూర్వకంగా వస్తే, సచివాలయాల్లోని డిజిటల్ అసిస్టెంట్లు ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేస్తారు. మిగతాది 2లో...

# భారత్, పాక్‌ను ఒకే త్రాసులో తూకం వేయలేం



**జమ్ము కశ్మీర్, జూలై7 ఆంధ్ర ప్రగతి** జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు పొరుగుదేశం పాకిస్థాన్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. బ్రెజిల్‌లో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించారు. పాక్ ఉగ్రవాద మిగతాది 2లో...

# ప్రతిపక్షంలో ఉన్నా జగన్ వైఖరి మారలేదు

## మీ తండ్రి హయాంలోనే భయపడలేదు..

## మీ రప్పా రప్పాకు భయపడతామా?: మంత్రి నారా లోకేశ్

## అధికారం పోయినా ఇంకా హెలికాప్టర్‌లోనే తిరుగుతున్నారని విమర్శ

## బ్లేడ్, గంజాయి బ్యాచ్‌లను వైసీపీ ప్రోత్సహించిందని వ్యాఖ్య

## నెల్లూరులో టీడీపీ నేతలతో మంత్రి సమన్వయ సమావేశం



**నెల్లూరు జూలై7జూలై7 ఆంధ్ర ప్రగతి** జ
"మీ తండ్రి వైఎస్ రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మా పార్టీకి చెందిన 164 మంది కార్యకర్తలను పొట్టనబెట్టుకున్నారు. ఆనాడే మేము భయపడలేదు. ఇప్పుడు అధికారం కోల్పోయిన మీ బెదిరింపులకు భయపడతామా?" అంటూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పై రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మిగతాది 2లో...

# చంద్రబాబు, పవన్ సమాధానం చెప్పాలి




2లో

- వైఎస్సార్ ఆర్కిటెక్చర్ వర్సిటీ విద్యార్థుల ఆందోళనకు షర్మిల మద్దతు
- సీఓఏ గుర్తింపు లేకుండా అడ్మిషన్లపై యాజమాన్యాన్ని నిలదీత
- జగన్, అవినాశ్‌తో పాటు చంద్రబాబు, పవన్‌పైనా విమర్శలు
- విద్యార్థుల సమస్యను వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్

# తెలంగాణలో జాతీయ క్రీడలు నిర్వహించండి

- ఢిల్లీ పర్యటనలో కేంద్రమంత్రి మన్‌సుఖ్ మాండవీయతో రేవంత్ భేటీ
- 'ఖేలో ఇండియా', '40వ జాతీయ క్రీడలు' రాష్ట్రానికి కేటాయించాలని కోరిక
- క్రీడా వసతుల అభివృద్ధికి నిధులు ఇవ్వాలని మనవి
- క్రీడాకారులకు రైలు ఛార్జీల రాయితీ పునరుద్ధరించాలని డిమాండ్



2లో

# మామిడి రైతులకు ప్రభుత్వం అండ

## కొనుగోళ్లు చేసేలా పలు కంపెనీలకు ఆదేశం



2లో

# సచివాలయాల్లోనే వారసత్వ ఆస్తుల రిజిస్ట్రేషన్..

(మొదటి పేజి తరువాయి)

గతంలో తహసీల్దార్ కార్యాలయాల్లో మ్యుటేషన్ల కోసం దరఖాస్తు చేసుకుంటే తీవ్ర జాప్యం జరుగుతోందని, సిబ్బంది పదేపదే తిప్పిస్తున్నారని ప్రభుత్వానికి వేల సంఖ్యలో ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో, ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయగానే భూ రికార్డుల్లో వివరాల నమోదు (మ్యుటేషన్) ఆటోమేటిక్‌గా జరిగిపోతుంది. దీంతో పాటు వారసులకు ఈ-పాస్‌బుక్ కూడా జారీ చేస్తారు.

ఈ విధానం అమలులోకి రావడానికి మరో రెండు, మూడు నెలల సమయం పట్టే అవకాశం ఉంది. రెవెన్యూ శాఖ మార్గదర్శకాలు విడుదల చేశాక, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ దీనిని అమలు చేస్తుంది. స్థానిక సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పర్యవేక్షణలో ఈ ప్రక్రియ పారదర్శకంగా జరగనుంది. కేవలం వారసత్వ ఆస్తులకు మాత్రమే ఈ విధానం వర్తిస్తుందని, ఇతర రిజిస్ట్రేషన్లు యథావిధిగా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనే జరుగుతాయని అధికారులు స్పష్టం చేశారు.

# అమరావతిలో దేశంలోనే అతిపెద్ద క్వాంటమ్ టెస్ట్ బెడ్

అమరావతి, **జూలై7 ఆంధ్ర ప్రగతి**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని అత్యాధునిక సాంకేతిక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా కూటమి ప్రభుత్వం కీలక అడుగు వేసింది. అమరావతిని 'క్వాంటమ్ గేట్ వే హబ్'గా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో రూపొందించిన 'క్వాంటమ్ వ్యాలీ డిక్లరేషన్'కు ఆమోదముద్ర వేసింది. ఈ మేరకు అధికారికంగా ఉత్తర్వులను జారీ చేసింది. గత నెల జూన్ 30న విజయవాడలో జరిగిన క్వాంటమ్ వ్యాలీ వర్క్‌షాప్‌లో ఈ డిక్లరేషన్‌ను రూపొందించారు. ఈ డిక్లరేషన్ కు ఆమోదం తెలపడం ద్వారా అమరావతిలో క్వాంటమ్ టెక్నాలజీ అభివృద్ధికి ప్రభుత్వం మార్గాన్ని సుగమం చేసింది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులో భాగంగా, దేశంలోనే అతిపెద్ద క్వాంటమ్ టెస్ట్ బెడ్ అయిన 'క్యూ-చిప్-ఇన్'ను రాబోయే 12 నెలల్లోగా అమరావతిలో ఏర్పాటు చేయనున్నట్లు తాజా ఉత్తర్వుల్లో ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో క్వాంటమ్ టెక్నాలజీకి సంబంధించిన పరిశోధన, ఆవిష్కరణలు, అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనతో పాటు అంతర్జాతీయ భాగస్వామ్యాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఈ నిర్ణయంతో భవిష్యత్ టెక్నాలజీ రంగంలో అమరావతి కీలక పాత్ర పోషించనుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# బ్రిక్స్ అనుకూల దేశాలపై ట్రంప్ టారిఫ్‌లు

(మొదటి పేజి తరువాయి)

సోమవారం తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ట్రంప్ ఈ హెచ్చరికలు జారీ చేశారు. "బ్రిక్స్ కూటమి అవలంబిస్తున్న అమెరికా వ్యతిరేక విధానాలతో ఏ దేశం ఏకీభవించినా, ఆ దేశంపై అదనంగా 10 శాతం సుంకం విధిస్తాం. ఈ విషయంలో మీరంతా దృష్టి సారించినందుకు ధన్యవాదాలు" అని ఆయన పేర్కొన్నారు. ఈ కొత్త సుంకాల విధానానికి సంబంధించిన అధికారిక లేఖలను సోమవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి వివిధ దేశాలకు పంపనున్నట్లు మరో సందేశంలో తెలిపారు. ప్రస్తుతం బ్రెజిల్‌లోని రియో డి జెనీరోలో బ్రిక్స్ దేశాల శిఖరాగ్ర సదస్సు జరుగుతోంది. ఈ సదస్సులో అమెరికా ఏకపక్షంగా సుంకాలను పెంచడంపై బ్రిక్స్ దేశాల నేతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. "ఏకపక్షంగా, విచక్షణారహితంగా సుంకాలను పెంచడం, ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాం" అని బ్రిక్స్ దేశాలు ఉమ్మడి ప్రకటనలో తెలిపాయి. పర్యావరణ పరిరక్షణ పేరుతో అభివృద్ధి చెందుతున్న దేశాలపై కొన్ని అభివృద్ధి చెందిన దేశాలు వాణిజ్య ఆంక్షలు విధించడాన్ని కూడా వారు తప్పుబట్టారు. ప్రస్తుతం బ్రిక్స్ కూటమిలో బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికాతో పాటు సౌదీ అరేబియా, ఈజిప్ట్, యూఏఈ, ఇథియోపియా, ఇండోనేషియా, ఇరాన్ సభ్య దేశాలుగా ఉన్నాయి. బ్రిక్స్ దేశాల ప్రకటన వెలువడిన కొద్దిసేపటికే ట్రంప్ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం.

# టెక్నాలజీతో జీరో క్రైమ్ రేట్ సాధించాలి

## : సీఎం చంద్రబాబు

**రియల్ టైమ్ గవర్నెన్స్ పై సీఎం చంద్రబాబు సమీక్ష**

**క్రైమ్ హాట్ స్పాట్స్‌పై సీసీ కెమెరాలతో నిరంతర నిఘా**

**ప్రభుత్వ రికార్డుల భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ**

**పిడుగులు పడే ప్రదేశంలో ముందుగానే సైరన్ హెచ్చరికలు**



ప్రజా భద్రత కోసం.. నేరాల కట్టడి కోసం.. దర్యాప్తు నిమిత్తం.. షాపింగ్ మాల్స్, థియేటర్లు, హోటళ్ల వద్ద ఉండే సీసీ కెమెరాల్లోని ఫుటేజీని సేకరించే వంటి వాటి విషయాల్లోనూ పబ్లిక్ సేఫ్టీ యాక్టును వర్తింప చేయాలన్నారు. మరోవైపు వివిధ రంగాల్లో డ్రోన్లు, సీసీ కెమెరాల వినియోగం పెంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ పురోగతిపైనా అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

**ప్రభుత్వ రికార్డుల భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ**

వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన రికార్డులు, డేటా భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీని వినియోగించాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రస్తుతం రెవెన్యూ రికార్డులను కూడా పూర్తి స్థాయి ప్రక్షాళన చేసి నూతన సాంకేతికతనే వినియోగించి భద్రంగా ఉండేలా చూడాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమాచారం డేటా లేక్ ద్వారా సమన్వయం చేయాలని సీఎం స్పష్టం చేశారు. మరోవైపు 517 పౌరసేవల్ని వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందిస్తున్నట్టు అధికారులు వివరించారు. అయితే అందిస్తున్న సేవలన్నీ యూజర్ ఫ్రెండ్లీగా ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పిడుగులు పడే ప్రాంతాల్లో విలువైన ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పనిచేయాలని.. ముందస్తు హెచ్చరికల వ్యవస్థ సమర్ధంగా పనిచేసేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. ముందుగానే ఆయా ప్రాంతాల్లో సైరన్ మోగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. భూగర్భ జలాల పర్యవేక్షణకు పీజియో మీటర్లు, సెన్సార్లు త్వరితగతిన పునరుద్ధరించాలని అన్నారు.

రిజర్వాయర్లలో ప్రస్తుతం ఉన్న నీరెంత, ఎంతమేర ప్రవాహాలు వస్తున్నాయి. సముద్రంలోకి విడుదల చేస్తున్న నీరెంత లాంటి వివరాలు నమోదు చేయాలన్నారు. రిజర్వాయర్లలో వచ్చే ప్రవాహాలకు సంబంధించిన వివరాలను రియల్ టైమ్ లో పర్యవేక్షిస్తే వరద నిర్వహణ చేయొచ్చన్నారు. ప్రస్తుతం వస్తున్న ప్రవాహాలతో రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లనూ పూర్తి సామర్థ్యంతో నింపుతున్నట్టు సీఎం స్పష్టం చేశారు.

మరోవైపు సముద్ర తీరప్రాంతాల్లో అలల ఉధృతి, చేపల వేటకు అవకాశం ఉన్న ప్రాంతాలపై ఇన్ కాయిస్ సంస్థ ఇచ్చే వివరాలను మత్స్యకారులకు, తీరప్రాంతాల్లోని వారికి అందేలా చూడాలని స్పష్టం చేశారు.

ప్రజల అవసరాలకు అనుగుణంగా పథకాల రూపకల్పన

ప్రతీ ప్రభుత్వ శాఖ తమ దగ్గర ఉన్న లబ్దిదారుల డేటా సహా ఇతర వివరాలను ఆర్టీజీఎస్ తో సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో వ్యత్యాసం ఉంటే తక్షణం ఆర్టీజీఎస్ కు తెలిపి డేటాను సవరించుకోవాలని స్పష్టం చేశారు. 2029 నాటికి పేదరిక రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దటమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అందుకు తగినట్టుగా సంక్షేమ పథకాల రూపకల్పన జరగాలని ముఖ్యమంత్రి అన్నారు.

పేదరిక నిర్మూలన కోసం చివరి వ్యక్తి వరకూ చేయూత అందించటమే కూటమి ప్రభుత్వ ఆలోచన అని అన్నారు. పీ4లో భాగంగా బంగారు కుటుంబం- మార్గదర్శి అనుసంధాన ప్రక్రియ నిరంతరం కొనసాగాలని సీఎం స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నిర్వహించిన ఈ సమీక్షకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు

# మామిడి రైతులకు ప్రభుత్వం అండ

## కొనుగోళ్లు చేసేలా పలు కంపెనీలకు ఆదేశం

అమరావతి, **జూలై7 ఆంధ్ర ప్రగతి**

మామిడి కొనుగోలుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. రైతులకు నష్టం జరక్కుండా కొనుగోళ్లకు చర్లు చేపట్టింది. ఇందులో భాగంగా మామిడి కొనుగోళ్లపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిరోజూ సమీక్షిస్తున్నారు. ఇందుకోసం మూడు జిల్లాల కలెక్టరేట్లలో కమాండ్ కంట్రోల్ సెంటర్లను ముఖ్యమంత్రి ఏర్పాటు- చేశారు. 50వేల మందికి పైగా రైతుల నుంచి మామిడి కొనుగోళ్లు చేసేలా చర్యలు తీసుకున్నారు. రైతుల నుంచి పర్లే, ఆగ్రో, కోకోకోలా, పెప్సీ వంటి సంస్థలు.. మామిడి కొనుగోలు చేసేలా సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. మామిడి రైతులను ఆదుకునేందుకు రూ.130 కోట్లు విడుదల చేయాలని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి సీఎం చంద్రబాబు లేఖ రాశారు. ప్రభుత్వ తీసుకుంటున్న చర్యలు మామిడి రైతుల విషయంలో సత్ఫలితాలను ఇస్తున్నాయి. ప్రభుత్వ ఆదేశాలతో కేజీ రూ.12 చెల్లించి కొనుగోళ్లు చేస్తున్నారు. ఇప్పటి వరకూ చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో 3,08,261 మెట్రిక్ టన్నుల మేర మామిడిని ట్రేడర్లు, ప్రాసెసింగ్ యూనిట్ల వారు కొనుగోలు చేశారు. మొత్తంగా ఈ సీజన్‌లో 3,75,000 మెట్రిక్ టన్నుల మేర మామిడి ఉత్పత్తి అవుతుందని అంచనా వేశారు. చిత్తూరు జిల్లాలో 1.65 లక్షల మెట్రిక్ టన్నులు, తిరుపతి జిల్లాలో 45 వేల మెట్రిక్ టన్నులు, అన్నమయ్య జిల్లాలో 16,400 మెట్రిక్ టన్నుల మేర మామిడి కొనుగోళ్లు చేశారు. ర్యాంపులు , మండీల ద్వారా మరో 81 వేల మెట్రిక్ టన్నుల మామిడి ఇతర రాష్ట్రాలకు విక్రయాలు జరిగాయి. మొత్తం 50,922 మంది రైతుల నుంచి మామిడి కొనుగోళ్లు అయ్యాయి. మామిడి రైతులకు అండగా ఉన్నామని మంత్రిఅచ్చన్నాయుడు అన్నారు. రైతులకు గత ప్రభుత్వం సరిగా ఆదుకోలేదన్నారు. కానీ తమ ప్రభుత్వంమామిడిన మద్దతు ఇచ్చి కొనుగోలు చేస్తోందని అన్నారు.

# తెలంగాణలో జాతీయ క్రీడలు నిర్వహించండి

## ఢిల్లీ పర్యటనలో కేంద్రమంత్రి మన్‌సుఖ్ మాండవీయతో రేవంత్ భేటీ

**జూలై7 ఆంధ్ర ప్రగతి**

తెలంగాణలో క్రీడారంగానికి పెద్దపీట వేసే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. తన ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన సోమవారం కేంద్ర క్రీడల శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయతో సమావేశమయ్యారు. తెలంగాణను జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు వేదికగా మార్చేందుకు అవకాశం కల్పించాలని ఈ భేటీలో ఆయన కేంద్రమంత్రిని కోరారు. రాష్ట్రంలో 'ఖేలో ఇండియా'తో పాటు ప్రతిష్ఠాత్మకమైన 40వ జాతీయ క్రీడలను నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ విన్నవించారు. ఈ మెగా ఈవెంట్ల నిర్వహణకు తెలంగాణ అన్ని విధాలా సిద్ధంగా ఉందని ఆయన వివరించారు. క్రీడల నిర్వహణకు అవసరమైన శిక్షణ, వసతుల కల్పన కోసం 'ఖేలో ఇండియా' పథకం కింద ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని కోరారు.

అదేవిధంగా, జాతీయ క్రీడల్లో పాల్గొనేందుకు వెళ్లే క్రీడాకారులకు గతంలో రైలు ఛార్జీల్లో అందిస్తున్న రాయితీని పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనివల్ల దేశవ్యాప్తంగా ఎందరో క్రీడాకారులకు ప్రయోజనం చేకూరుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తులపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు.

# ప్రతిపక్షంలో ఉన్నా జగన్ వైఖరి మారలేదు

(మొదటి పేజి తరువాయి)

ప్రతిపక్షంలోకి వచ్చినా జగన్ వైఖరిలో ఎలాంటి మార్పు రాలేదని, ఆయన పర్యటనలంటేనే ప్రజల ప్రాణాలు తీయడమని ఘాటుగా విమర్శించారు. నెల్లూరులోని అనిల్ గార్డెన్స్‌లో టీడీపీ పట్టణ నియోజకవర్గ కార్యకర్తలు, నేతలతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఎక్కడికి వెళ్లినా మనుషుల్ని చంపుకుంటూ వెళుతున్నారు, పల్నాడు జిల్లా పర్యటనలో ఒకరిని పరామర్శించడానికి వెళ్లి ముగ్గురిని చంపారు. ఒకరిని కారు కింద పడేసి చంపారు. రెండో వ్యక్తి ఊపిరాడక చనిపోయారు. మూడో వ్యక్తి అంబులెన్స్ లో ఇరుక్కుపోయారు. జనసమీకరణ మనం చేయలేక కాదు.. మనవల్ల ప్రజలు ఇబ్బంది పడకూడదు. కార్యకర్త కారు కిందపడితే కనీసం దిగి చూడలేదు. కార్యకర్తను రోడ్డున పక్కన పడేసి వెళ్లిపోయారు. దిగి చూసి ఆసుపత్రికి పంపించి ఉంటే బతికేవాడు. బాధిత కుటుంబం తల్లిని తీసుకువచ్చి కనీసం కూర్చోపెట్టలేదు. గ్లాస్ మంచినీరు అయినా ఇచ్చారా? సొంత కార్యకర్త చనిపోతే నిల్చొని రెండు భుజాలు తట్టి వెళ్లిపోయారు.

వైసీపీ తీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలి. బ్లేడ్ బ్యాచ్ ను, గంజాయి బ్యాచ్ ను ప్రోత్సహిస్తున్నారు. మీ తండ్రి హయాంలోనే 164 మంది కార్యకర్తలను చంపారు. అప్పుడే భయపడలేదు, మీ రప్పా, రప్పాకు భయపడతామా? ప్రతిపక్షంలో ఉండగా బాబు గారి ఇంటి గేటుకు తాళ్లు కట్టారు. వీరు మాట్లాడతున్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరికైనా తిరిగే హక్కు ఉంది. తిరగమంటే మనుషులను చంపుతున్నారు. నిబంధనలు పాటించమంటే ఎదురుదాడి చేస్తున్నారు. చిన్నసందులో వెళ్తా, మరో ముగ్గురుని చంపుతా అంటున్నారు.

## టీడీపీ కార్యకర్తలు అలక మానుకోవాలి

"మనకు ఉన్న పెద్ద జబ్బు అలగడం. పార్టీలో సంస్కరణల కోసం నేను పోరాడుతున్నా. కొన్ని నిర్ణయాలు తప్పు కావచ్చు. నమ్ముకున్న సిద్ధాంతం కోసం పోరాడుతున్నా. ఒక్కసారి చంద్రబాబు గారు నిర్ణయం తీసుకున్న తర్వాత తలవంచి పనిచేస్తా. పార్టీ ఫస్ట్, కార్యకర్తలు పస్ట్.



కార్యకర్తలు అలక మానుకోవాలి. మన సమస్యలు కలిసికట్టుగా కూర్చొని మనమే పరిష్కరించుకోవాలి..." అని లోకేశ్ హితవు పలికారు.

సమన్వయ సమావేశం అనంతరం దాదాపు 1500 మందిని మంత్రి నారా లోకేష్ కలిశారు. వివిధ సమస్యలపై ప్రజలు, కార్యకర్తల నుంచి అర్జీలు స్వీకరించారు. సమస్యల పరిష్కరించి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ప్రతిఒక్కరితో కలిసి ఫోటోలు దిగారు.

ఈ కార్యక్రమంలో మంత్రి పి.నారాయణ, జిల్లా ఇంఛార్జ్ మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్, జిల్లా టీడీపీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, బీద రవిచంద్ర యాదవ్, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఏపీ ఖాదీ అండ్ ఇండస్ట్రీస్ బోర్డు ఛైర్మన్ కేపీ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

**భిక్షాటన చేసే చిన్నారులకు మంత్రి లోకేశ్ అండ...**

**ఆ ఇద్దరికీ వీఆర్ స్కూల్‌లో అడ్మిషన్**

వీధుల్లో భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్న ఇద్దరు నిరుపేద చిన్నారుల జీవితాల్లో ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కొత్త వెలుగులు నింపారు. చదువుకోవాలన్న వారి ఆకాంక్షను నెరవేరుస్తూ, వారికి నెల్లూరులోని ప్రతిష్టాత్మక వీఆర్ హైస్కూల్‌లో అడ్మిషన్ కల్పించి అండగా నిలిచారు.

వివరాల్లోకి వెళితే, సోమవారం నెల్లూరులోని వీఆర్ హైస్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రి లోకేశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా, గత శనివారం తమను పాఠశాలలో చేర్పించాలని కమిషనర్‌ను కోరిన సీహెచ్ పెంచలయ్య, వి.వెంకటేశ్వర్లు అనే ఇద్దరు చిన్నారుల విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన మంత్రి లోకేశ్, ఆ చిన్నారులిద్దరికీ అదే పాఠశాలలో అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేయించారు. వారి అడ్మిషన్ ఫారాలను స్వయంగా పాఠశాల ఏవీఓ వెంకటరమణకు అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "ఈ చిన్నారుల విద్యాభ్యాసానికి పూర్తిగా అండగా ఉంటాను. వారు కష్టపడి చదువుకుని, భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలి" అని ఆకాంక్షించారు. వారికి ఆల్ ది బెస్ట్ చెప్పినట్టు ఆయన తన సోషల్ మీడియా ఖాతా ద్వారా వెల్లడించారు. మంత్రి చూపిన చొరవతో ఆ చిన్నారుల జీవితం కొత్త మలుపు తిరిగినట్లయింది.

# చంద్రబాబు, పవన్ సమాధానం చెప్పాలి

## వైఎస్సార్ ఆర్కిటెక్చర్ వర్సిటీ విద్యార్థుల ఆందోళనకు షర్మిల మద్దతు

అమరావతి, **జూలై7 ఆంధ్ర ప్రగతి**

వైఎస్సార్ కడప జిల్లాలోని ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని, దీనికి గత వైసీపీ ప్రభుత్వంతో పాటు ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా బాధ్యత వహించాలని... దీనికి సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్ సమాధానం చెప్పాలని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. వర్సిటీలో ఆందోళన చేస్తున్న విద్యార్థులకు ఆమె సోమవారం మద్దతు తెలిపి, వారి సమస్యలపై తీవ్రంగా స్పందించారు. కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (సీఓఏ) నుంచి తప్పనిసరి అనుమతులు లేకుండా 2020లో విద్యార్థులను ఎలా చేర్చుకున్నారని ఆమె యూనివర్సిటీ యాజమాన్యాన్ని నిలదీశారు. "ఒక్కో విద్యార్థి సుమారు రూ.15 లక్షలు ఖర్చుపెట్టి ఐదేళ్ల కోర్సు పూర్తి చేయబోతున్నారు. ఈ సమయంలో వారి సర్టిఫికెట్లకు విలువ ఉంటుందో లేదో తెలియని పరిస్థితి నెలకొనడం అత్యంత బాధాకరం" అని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యకు మాజీ ముఖ్యమంత్రి జగన్, స్థానిక ఎంపీ అవినాశ్ రెడ్డి నిర్లక్ష్యమే కారణమని ఆమె ఆరోపించారు. "అధికారంలో ఉన్నప్పుడు సీఓఏ అనుమతుల కోసం వారెందుకు ప్రయత్నించలేదు? ఢిల్లీలోనే ఉండే సీఓఏతో ఎంపీ అవినాశ్ రెడ్డి ఎందుకు మాట్లాడలేదు?" అని ఆమె ప్రశ్నించారు. అదే సమయంలో, గత ప్రభుత్వం చేసిన తప్పును సరిదిద్దాల్సిన బాధ్యత ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై ఉందని షర్మిల స్పష్టం చేశారు. "కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉంది. అయినా ఈ చిన్న విషయాన్ని ఎందుకు పట్టించుకోవడం లేదు? విద్యార్థుల సర్టిఫికెట్లకు విలువ లేకపోతే వారి భవిష్యత్తు ఏమిటి? అని నిలదీశారు. విద్యార్థుల సమస్యను తక్షణమే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు ఆమె తెలిపారు.ద

# భారత్, పాక్‌ను ఒకే త్రాసులో తూకం వేయలేం

(మొదటి పేజీ తరువాయి)

మద్దతుదారని, భారత్ ఉగ్రవాద బాధిత దేశమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ రెండింటినీ ఒకే త్రాసులో తూకం వేయలేమన్నారు. 'పాకిస్థాన్ ఉగ్రవాదులకు మద్దతుగా నిలుస్తోంది. భారత్ మాత్రం ఉగ్రవాద బాధితురాలిగా ఉంది. ఈ రెండింటినీ ఒకే త్రాసులో తూకం వేయలేం' అని ప్రధాని పేర్కొన్నారు. ఉగ్రవాదులకు మౌనంగా మద్దతు ఇవ్వడం కూడా ఆమోదయోగ్యం కాదని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడిని ఖండించడంలో భారతదేశానికి మద్దతుగా నిలిచిన దేశాలకు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు. **పహల్గాం ఉగ్ర దాడిని ఖండించిన బ్రిక్స్..** బ్రెజిల్‌లోని రియో డీ జెనీరలో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరుగుతోంది. ఈ సదస్సుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్ర దాడిని బ్రిక్స్ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఉగ్రదాడులు ఎక్కడ జరిగినా ముక్త కంఠంతో ఖండిస్తున్నామని, టెర్రరిజం ఏ రూపంలో ఉన్న వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశాయి. ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. ఈ మేరకు 'రియో డీ జెనీరో డిక్లరేషన్'ను సభ్యదేశాలు విడుదల చేశాయి. 'ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా వ్యతిరేకిస్తున్నాం. క్రాస్ బార్డర్ టెర్రరిజంతోపాటు ఉగ్రమూకలకు నిధులు అందిస్తూ, ఆశ్రయం కల్పించడాన్ని ఖండిస్తున్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో కలిసికట్టుగా ముందుకు వెళ్తాం. ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థల పట్ల కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం' అని అందులో పేర్కొన్నాయి. అయితే ఈ తీర్మానంలో ఎక్కడా పాకిస్థాన్ పేరు ప్రస్తావించలేదు.





# వన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన నెరవాటి ఇంగ్లీష్ మీడియం పాఠశాల.!

**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జులై 07:**
నెరావాటి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జూలై మొదటి వారం సందర్భంగా వన మహోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా, అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ, వృక్షాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించబడింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీమతి విజయలక్ష్మి(నంద్యాల డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ అధికారి) మాట్లాడుతూ, "వన మహోత్సవాన్ని కేవలం ఒక వారం కాదు, ప్రతి రోజు జరుపుకోవాలి" అని అన్నారు. వృక్షాలు శుద్ధమైన ఆక్సిజన్‌ను అందిస్తాయి, అధిక వేడి తగ్గించుతాయి, భూమి ఉష్ణోగ్రతను నియంత్రిస్తాయి, గ్లోబల్ వార్మింగ్‌ను అడ్డుకుంటాయి అని వివరించారు.
అనంతరం, పాఠశాల ప్రధానాచార్యులు శ్రీ మొమిన్ ఫరైతుల్లా గారు తన ప్రసంగంలో ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, ఇవి మన భవిష్యత్తుకు ఆయుధాలుగా పనిచేస్తాయని తెలిపారు. చిన్న





వయస్సులోనే పిల్లలకు పర్యావరణాన్ని ప్రేమించే గుణాన్ని అలవర్చడం ఎంతో అవసరమన్నారు.
వన మహోత్సవ ప్రాముఖ్యతను వివరించడంతో పాటు, ఈ సంవత్సరం యొక్క థీమ్‌ను "ఒక మొక్క %-% తల్లికి అర్పణ" గా ప్రకటించారు. విద్యార్థులు తమ తల్లుల పేరుతో ఒక మొక్కను నాటి దాన్ని ప్రేమగా సంరక్షించాలని కోరారు.
చివరిగా, పాఠశాల ఛైర్మన్ శ్రీ నెరవతి ఆనందగుప్త మాట్లాడుతూ, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమిష్టి కృషిని అభినందించారు. "మన భూమిపై ఆరోగ్యంగా జీవించాలంటే వృక్ష నాటనను జీవిత భాగంగా చేసుకోవాలి" అని ఆయన చెప్పారు. కార్యక్రమం ముగింపుగా ముఖ్య అతిథి శ్రీమతి విజయలక్ష్మి, డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ అధికారి, ఛైర్మన్ శ్రీ నెరవతి ఆనందగుప్త గారు విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలను నాటి వన మహోత్సవాన్ని విజయవంతంగా ముగించారు. ఈ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణ పట్ల పాఠశాల చూపిన నిబద్ధతకు మెరుగైన ఉదాహరణగా నిలిచింది.






## మాజీ కౌన్సిలర్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కిషోర్, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జులై 07:**
మాజీ కౌన్సిలర్ చిలుకలవెంకటసుబ్బయ్య గౌడ్ వారి మాతృమూర్తి మాజీ కౌన్సిలర్ చిలుకలలక్ష్మీ దేవమ్మ శుక్రవారం నాడు అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. నేడు మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ భాష వారి కుటుంబ సభ్యులను ప్రమర్శించి ఎన్నో సంవత్సరాల నుండి మా కుటుంబానికి అండగా నిలుస్తున్నారని వారి సేవలను మర్చిపోలేమన్నారు అదేవిధంగా వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, మాజీ కౌన్సిలర్ పుల్లమ్మ, అడ్వకేట్ రామసుబ్బయ్య,మాధవస్వామిమాధవ రెడ్డి ,యూనిస్, బషీర్, అహ్మద్,రామచంద్రుడు ,ఎద్దురవి,నేసప్రసాద్, రవికుమార్, హుస్సేన్ రెడ్డి, షేక్ షా, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

## రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల నష్టపోయిన రైతుల నాదుకోవాలి.



**ఆంధ్ర ప్రగతి పొలిమ గుండ్ల జులై 07:** కొలిమిగుండ్ల మండలం కలవటాల గ్రామం సమీపంలో గల రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ కాలుష్యం వల్ల 5సంవత్సరాలనుండి పంటలు నష్టపోతున్న రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి. మరియు భూములు కోల్పోయిన రైతు కుటుంబానికి పర్మనెంట్ ఉద్యోగం కల్పించాలి ఫ్యాక్టరీ వారు కొనుగోలు చేసి బీడు భూములను రైతులకు పంటలు వేసుకునే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలి,గత ప్రభుత్వం జారిచేసిన జీవో నెంబర్ 271ప్రకారం స్థానికులకే 75 % ఉద్యోగాలు కల్పించాలని రేవులేషనరీ సోషలిస్ట్ పార్టీ ఆర్ఎస్పి నంద్యాల జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు జిల్లా జాయింట్ సెక్రెటరీ సుబ్బయ్య బనగానపల్లె కన్వీనర్ అబ్రహం ఎమ్మార్వో కి వినత పత్రం అందజేయడం జరిగింది. ఈ సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే రామ్కో సిమెంట్ పైన పెద్ద ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి గ్రామాల నుండి నష్టపోయిన రైతులను కలుపుకొని చేపడతామని తెలియజేయడం జరిగింది.

## పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 75 ఫిర్యాదులు.

### విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో న్యాయం చేస్తాం. -జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ జూలై 07:**
నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీఅధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 75 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేయడం, పొలం తగాదాలు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.
1) శిరివెళ్ల గ్రామం నందు సుబ్బరాయుడు అనే వ్యక్తి వద్ద 2,00,000/- లకు నెలకు 10,000/- చొప్పున చీటి డబ్బులు కట్టను. చీటీ మొత్తం పూర్తయి రెండు నెలలు అవుతున్న డబ్బులు ఇవ్వడం లేదు. ఎందుకు




ఇవ్వడంలేదని సుబ్బరాయుడును అడగగా మీ అన్న డబ్బులు ఇవ్వాలి మీ అన్న అప్పు నువ్వు కట్టు అని దబాయిస్తున్నాడని న్యాయంగా నాకు రావలసిన డబ్బులు ఇవ్వకుండా మోసం చేసి నన్ను బెదిరిస్తున్నాడు. నాకు న్యాయం చేయండని శిరివెళ్ల గ్రామానికి చెందిన కె.రాఘవేంద్ర జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.
2) ఎం. తిమ్మాపురం నందు నా అరటి పొలంలోనికి ఔటు. వెంకటరమణ అను వ్యక్తి అక్రమంగా ప్రవేశించి సుమారు 150 అరటి చెట్లను నరికి వేశాడని నాకు న్యాయం చేయండని అదే గ్రామానికి చెందిన వెంకటస్వామి జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.
3).నంద్యాల మండలం పులమద్ది గ్రామం నందు నా పొలం మధ్యలో కరెంటు స్తంభాలు వేశారని వాటిని తీసివేయాలని ఎలక్ట్రికల్ ఏడి కి విజ్ఞప్తి చేయగా వారంలోపు తీసివేస్తామని చెప్పారని కానీ స్తంభాలు తీసివేయకుండా ఇప్పుడు కరెంటు వైర్లు కూడా లాగడం జరిగిందని నాకు న్యాయం చేయండి అని పులిమద్ది గ్రామానికి చెందిన ఉమాదేవి జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 4).గోస్పాడు మండలం ఎం.చింతకుంట గ్రామానికి చెందిన డి.హుస్సేనమ్మ సిరిపురం టౌన్షిప్ (దీపిగుంట్ల సమీపంలో) లోని ఒక ప్లాట్ కొనుగోలు నిమిత్తం, పాణ్యం గ్రామానికి చెందిన డి. జమాల్ బాషా అనే వ్యక్తికి ఫోన్ పే మరియు నగదు రూపంలో మొత్తం రూ.3,20,000/- చెల్లించిందని. అయితే, చాలా కాలం గడిచినా అతను ప్లాట్ రిజిస్ట్రేషన్ చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ వచ్చాడు. మేము గట్టిగా అడిగినపుడు, "మీ డబ్బులు నేను వాడుకున్నాను, త్వరలో రిజిస్ట్రేషన్ చేస్తాను" అని చెప్పి, ప్లాట్ రిజిస్ట్రేషన్ అలస్యం చేశాడు. తర్వాత కూడా అతను రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో మేము మరోసారి రూ.3,20,000/- చెల్లించి వేరే మార్గంలో (యజమాని ద్వారా) ప్లాట్ రిజిస్ట్రేషన్ చేయించుకోవలసి వచ్చింది. మేము డబ్బులు అడిగినప్పుడల్లా అతను "మీకు డబ్బులు ఇవ్వను, ఇంకా అడిగితే మిమ్మల్ని చంపేస్తాను" అని బెదిరిస్తున్నాడు. ఈ నేపథ్యంలో మా ఫిర్యాదును పరిశీలించి, డి.జమాల్ బాషా అనే వ్యక్తిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మాకు డబ్బులు తిరిగి అందించేలా చర్యలు తీసుకోవాలని డి. హుస్సేన్ అమ్మ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

## గిరిజనులకు ప్రభుత్వం అండ.. :డాక్టర్ పి సంపత్ కుమార్.

**ఆంధ్ర ప్రగతి విజయవాడ జులై 07:**
రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ పరిధిలో ఉన్న మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లను రోస్టర్ పద్ధతి ద్వారా కేటాయించి గిరిజనులకు రావాల్సిన 6 శాతం రిజర్వేషన్ కల్పించి ఉపాధి కల్పించాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ సీనియర్ ఐఏఎస్ అధికారి డాక్టర్ పి సంపత్ కుమార్ ని కోరారు.
సోమవారం విజయవాడ మంగళగిరి లో ఉన్న మున్సిపల్ డైరెక్టర్ ఆఫ్ కమిషనర్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో డైరెక్టర్ %డ% కమిషనర్ డాక్టర్ పి సంపత్ కుమార్ ఐఏఎస్ ని జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి వివిధ సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని షాపింగ్




కాంప్లెక్స్, కూరగాయల మార్కెట్ రూమ్స్, ప్రతి ఒక్కటి గిరిజనులకు అందేలా కృషి చేయాలన్నారు. అదేవిధంగా గిరిజనులకు కేటాయించిన ఆరు శాతాన్ని అమలు చేసి ఉపాధి కల్పనకు కృషి చేయాలన్నారు. డిప్లమా, ఇంజనీరింగ్, డిగ్రీ చదువుకున్న నిరుపేద గిరిజనులకు ఔట్సోర్సింగ్ పద్ధతి ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి జీవనాధారానికి తోడ్పాటుకు కృషి చేయాలన్నారు. షాపింగ్ కాంప్లెక్స్ టెండర్లలో నోటిఫికేషన్ జారీ చేసి 6 శాతం రిజర్వేషన్ ప్రకారం రోస్టర్ పద్ధతిని పాటించాలన్నారు.

### గిరిజనులకు ప్రభుత్వం అండగా ఉంటుంది.

అన్ని రంగాల్లో గిరిజనులు అభివృద్ధి చెందాలని సంకల్పంతో ప్రభుత్వం కృషి చేస్తుందని గిరిజనుల ఉపాధి కల్పనకు మున్సిపల్ విభాగం తరఫున అన్ని విధాల ఆదుకుంటామని డైరెక్టర్ అండ్ కమిషనర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారి డాక్టర్ పి సంపత్ కుమార్ భరోసా ఇచ్చారు. సంపత్ కుమార్ ఐఏఎస్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# వక్ఫ్ బోర్డ్ స్థలంలో సీజ్ చేసిన రూములను ప్రభుత్వం అనుమతి లేకుండా ఎలా తెరుస్తారు.

## వక్ఫ్ బోర్డ్ భూములు కాపాడాలి. - పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎండి.రఫీ.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 07:**
నంద్యాల పట్టణంలో బాలాజీ కాంప్లెక్స్ లో ఉన్న వక్ఫ్ బోర్డ్ స్థలంలో ఉన్న వక్ఫ్ బోర్డ్ అధికారులు సీజ్ చేసిన రూముల్లో ఎలా తెరుస్తారని పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎండి.రఫీ ప్రశ్నించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు రఫీ మాట్లాడుతూ మౌలానా ముస్తాక్ అహ్మద్ 2019 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు లీజ్ తీసుకొని డబ్బులు కట్టలేదని, 2023 సంవత్సరం జనవరి 17 తేదీన డబ్బులు కట్టలేదని వక్ఫ్ బోర్డ్ అధికారులు వచ్చి ,పోలీసులు,రెవిన్యూ అధికారులతో కలిసి రూములకు సీజ్ చేయడం జరిగింది. కానీ నేడు అధికార పార్టీ అండా దండా చూసుకొని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ తన రాజకీయ అండతో అధికారులు సీజ్ చేసిన రూముల్లో తాళాలు పళగొట్టి తన కార్యాలయంగా మార్చుకోవడం జరిగింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వక్ఫ్ బోర్డ్ భూములను కాపాడాల్సిన నాయకులే ,నేడు నంద్యాల పట్టణంలో బాలాజీ కాంప్లెక్స్ ఉన్న 1.74 సెంటు స్థలంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ కబ్జాకు చేస్తున్నారని వారు తెలిపారు. నిన్న రాత్రి సోషల్ మీడియాలో వచ్చిన వీడియో ద్వారా స్పష్టంగా రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కుర్చీలో కూర్చొని సీజ్ చేసిన రూముల్లో పగలగొడుతున్న కూడా ఇప్పుడు వరకు అధికారులు ఆయన పైన ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. సామాన్య ప్రజలు వక్ఫ్ బోర్డ్ స్థలంలో సీజ్ రూములు ఓపెన్ చేస్తే వక్ఫ్ బోర్డ్ అధికారులు సామాన్య ప్రజలకు ఇబ్బందులు కేసులు పెడతారు. కానీ నేటి వరకు వక్ఫ్ బోర్డ్ అధికారులు బాలాజీ కాంప్లెక్స్ లో ఉన్న స్థలంలో ఎందుకు పరిశీలన చేయలేదని ఆ నాయకుడు ద్వారా ఏమైనా మామూలు తీసుకున్నారని అనుమానం వ్యక్తం చేశారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర విద్యాశాఖ ఐటీ శాఖ మినిస్టర్ నారా లోకేష్ రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఫారుక్ తక్షణమే స్పందించి ఇలాంటి వాళ్లపైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వక్ఫ్ బోర్డు స్థలాలను కాపాడాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో కలిసివచ్చే అన్ని మైనార్టీ సంఘాలను విద్యార్థి యువజన సంఘాలను కుల సంఘాలను కలుపుకొని పోరాటాలకు శ్రీకారం చూడతామని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# రాష్ట్ర స్థాయి చదరంగం టోర్నమెంట్ కు జిల్లా జట్టు ఎంపిక పోటీలు.

**13 సంవత్సరాల లోపు బాల బాలికలకు జిల్లాస్థాయి పోటీలు.**

**ప్రారంభించిన జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ.**



జిల్లాస్థాయి చదరంగం జట్టు ఎంపిక పోటీలు ప్రారంభిస్తున్న జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జులై 07:**
ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 2,3వ తేదీలలో మచిలీపట్నంలో నిర్వహించనున్న 13 సంవత్సరాల లోపు బాల, బాలికల రాష్ట్రస్థాయి చెస్ టోర్నమెంట్ లో పాల్గొనే నంద్యాల జిల్లా జట్ల క్రీడాకారులను ఎంపిక చేయడం కోసం ఆదివారం నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వహణలో,స్థానిక నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో చదరంగం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి నిర్వహణలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో నంద్యాల చెస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ నెరవాటి కృష్ణ సాయి రోహిత్, ప్రముఖ సర్జన్ డాక్టర్ నీలా ప్రసాద్ అతిథులుగా పాల్గొని చెస్ బోర్డు పై పావులను కదిలించి పోటీలను ప్రారంభించారు.

ఈ పోటీలలో 100 మంది చదరంగం క్రీడాకారులు నంద్యాల జిల్లా వివిధ ప్రాంతాల నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ చదరంగం క్రీడాకారులు ఏకాగ్రతతో, క్రమశిక్షణ తో నిరంతరం సాధన చేస్తే విజయాలు లభిస్తాయని అన్నారు. చదరంగం క్రీడ మెదడు ను పదను పెట్టి బాలల మేధో సంపత్తి పెంచుతుందని అన్నారు.తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులను క్రీడలలో ప్రోత్సహించాలని కోరారు.నెరవాటి కృష్ణ సాయి రోహిత్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల మానసిక వికాసానికి దోహదం చేస్తాయని అన్నారు.తమ పాఠశాలలో చదరంగం పోటీలను నిర్వహించడానికి భవిష్యత్తులో కూడా తమ వంతు సహకారం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రామసుబ్బారెడ్డి, నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ నెరవాటి కృష్ణ సాయి రోహిత్, డాక్టర్ నీలా ప్రసాద్, జిల్లా వైద్య శాఖ కార్యాలయం ఏ.వో. డాక్టర్ భరత్, నేషనల్ ఆర్బిటర్ సుజాత, జిల్లా చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి రాజా చక్రవర్తి,క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు, శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండించిన పొగాకు కొనుగోలుకు స్పందించని పొగాకు కంపెనీ.

## అగ్రిమెంట్ అయినప్పటికీ రైతు వద్దకు రాకుండా కాలయాపన చేస్తున్న పొగాకు కొనుగోలుదారులు.



**ఆంధ్ర ప్రగతి కోవెలకుంట్ల జులై 07:**
నంద్యాల జిల్లా బనగానపల్లి మండలం ఇల్లూరు కొత్తపేట మరియు వివిధ గ్రామాలు ప్రజలు తమ వ్యవసాయ రంగంలో పొగాకు పంటకు పొగాకు కొనుగోలు దారి నుండి అగ్రిమెంట్ ప్రకారం క్వింటా ఒక్కంటికి 18 వేల రూపాయలు అగ్రిమెంట్ ఇవ్వటం జరిగినది. కానీ కొనుగోలుకు ఏమాత్రం రైతులకు దగ్గరికి రాకుండా మాయ మాటలు చెప్పి కాలయాపన చేస్తున్నారు. దీనిపై రైతులు అందరికీ న్యాయం చేయమని రాష్ట్ర న్యాయశాఖ మంత్రి యన్. ఎం. డి. ఫరుక్ కి రైతులు అందరు కూడా ఏకమై టిడిపి జిల్లా ఇంచార్జ్ ఫిరోజ్ కు రైతుల యొక్క వివరాలు తెలియజేస్తూ వారికి గిట్టుబాటు ధర కల్పించి పొగాకు కొనుగోలు కొరకు న్యాయశాఖ మంత్రిని న్యాయం చేయమని వారి అర్జీ నందు పేర్కొనడం జరిగినది. సదరు టొబాకో కంపెనీ వారు రైతుల యొక్క బాధలను, వారి కష్టాలను గుర్తించి ఉన్నత అధికారులు మరియు న్యాయశాఖ మంత్రి, పూర్తి విశ్లేషణ చేపట్టి తగు న్యాయం చేయమని ఇల్లూరు కొత్తపేట రైతాంగం కోరు-కొనడం జరిగినది. రైతు పండించిన పొగాకుతో యన్.ఎం.డి మంత్రివర్యుల కార్యాలయానికి రైతులందరూ ఈరోజు రావడం జరిగినది. రైతు తాము పండించిన పంటలో దాదాపు కూలీలు రోజు వక్కంటికి ఒక మనిషికి 500 రూపాయలు చొప్పున దాదాపు రైతుకు ఎకరమునకు లక్ష రూపాయలు ఖర్చు భరించడం జరిగినది అని రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఈ విధంగా రైతు పండించిన పంటకు తగు న్యాయం జరగకపోతే రైతు నష్టపోవడానికి ఎక్కువ ఆస్కారం కలదు. రైతు సుభిక్షం కోరుతూ ప్రతి ఒక్క ఉన్నత అధికారులు దీనిపైన పూర్తి విశ్లేషణ చేపట్టి తగు న్యాయానికి పరిష్కారం చూపిస్తారని ప్రతి ఒక్క రైతు ఎదురుచూస్తూ ఉన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల సేవలు చిరస్మరణీయం.

## సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.



**ఆంధ్ర ప్రగతి డోన్ జులై 07:** జూలై 07 న స్వాతంత్ర్య సమరయోధులుకళా వెంకటరావు జయంతి సందర్భంగాడోన్ పట్టణం లో సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి ఆద్వర్యం లో స్వాతంత్ర్య సమరయోధులు కళా వెంకటరావు జయంతిని పురస్కరించుకొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించి వారిని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి, మాట్లాడుతూ..మన దేశం కోసం స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న ప్రతి ఒక్క స్వాతంత్ర సమరయోధుడిని జీవిత చరిత్ర తెలుసుకొని వారు చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటూ వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు మన దేశ అభివృద్ధిలో తోడ్పడాలని వారు తెలియజేశారు. మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను,శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.

# సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలి: సీపీఐ.



**ఆంధ్ర ప్రగతి మహానంది జులై 07:**మహానంది మండలంలోని అబ్బీపురం గ్రామ సమస్యలను పరిష్కరించకపోతే శ్రీశైలంలో ఉన్న ఐటీడీఏ కార్యాలయం ఎదుట ఆమరణ నిరాహార దీక్షల ద్వారా ఉద్యమిస్తామని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా పక్రుద్దీన్ హెచ్చరించారు. సోమవారం అబ్బీపురం గ్రామంలోసిపిఐ శాఖ మహాసభ కార్యదర్శి లక్ష్మయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలు అందజేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అవి అమలు చేయాలన్నారు.తూతూ మంత్రంలా 2 పథకాలు అమలు చేసి మిగతా వాటిపై దృష్టి పెడుతున్నామంటున్నారే గానీ అమలు చేయడంలో ఏ మాత్రం శ్రద్ధ చూపడం లేదన్నారు. కేంద్రం నుంచి వచ్చిన నిధులన్నీ పథకాల పేరుతో పక్కదారులు పడుతూ ఉన్నాయని, గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న వ్యవసాయ కూలీలకు గత 10 వారాలుగా డబ్బులు పడడం లేదన్నారు. వ్యవసాయ కూలీలకు కేంద్రం నుంచి వచ్చిన నిధులను పథకాలని ఆ నిధులను కూడా వాడుకుంటున్నారని విమర్శించారు.మహానంది మండలంలో గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో జగనన్న కాలనీలకు ఇచ్చిన స్థలాలకు ఇల్లు నిర్మించేందుకు నిధులు ఇవ్వకపోవడంతో, ఇచ్చిన ఆ స్థలాల్లో పిచ్చి మొక్కలు పెరిగి పాములు పుట్ర తిరుగుతున్నాయన్నారు. అబ్బీపురంలోని చెంచు కాలనీ అభివృద్ధికి వచ్చిన నిధులు కూడా పక్కదారులు మల్లాయని, నేటికీ చెంచు కాలనీ ప్రజలు పూరి గుడిసెల్లో పాము పుట్రల మధ్య జీవించడం చాలా విచారకరమన్నారు.జిల్లా ఉన్నతాధికారులు, ఐటిడిఏ అధికారులు చెంచు కాలనీ పై దృష్టి పెట్టకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ఐటీడీఏ కార్యాలయం ఎదుట ఆమరణ నిరాదీక్షకు దిగుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి. ఆర్ సామేలు, మండల సహాయ కార్యదర్శి తుపాకుల వెంకటేశ్వర్లు, రాజా, లక్ష్మిదేవి, లక్ష్మయ్య, నరసింహుడు,నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మందకృష్ణ జన్మదిన వేడుకలు.



**ఆంధ్ర ప్రగతి మహానంది జులై 07:**
మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో ఎంఆర్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం గ్రామంలో ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి మహానంది మండల ఇన్చార్జి పూల. వెంకట సుబ్బన్న,జిల్లా నాయకులు కో ఇన్చార్జి గోష్పాతుల. నరసింహులు ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు.అనంతరం కేక్ కట్ చేసి మందకృష్ణ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ ఉద్యమం స్థాపించి నేటికి 31 సంవత్సరాలు పూర్తయిందన్నారు. అణగారిన వర్గాల కోసం అలుపెరుగని పోరాటం చేసి ఎన్నో సామజిక అంశాలపై పోరాడి, విజయం సాధించిన ఘనత మంద కృష్ణ మాదిగకు దక్కుతుందన్నారు.ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడంతో పాటు, మందకృష్ణకి పద్మశ్రీ రావడం శుభ సూచికమన్నారు. సమాజంలో అందరి కోసం పోరాడిన వ్యక్తి అని,మందకృష్ణ మాదిగ ఆలోచన విధానంతో ఆయన అడుగుజాడల్లో నడుస్తామన్నారు. ఎస్సీ వర్గీకరణకు సహకరించిన ప్రధాని నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మాదిగ దండోరా తరుపున శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఇన్చార్జిలు,గడ్డం నాగేశ్వరరావు, మంద అనిల్, గాజులపల్లె గ్రామ అధ్యక్షులు మేకల రవి కృష్ణ , గడ్డం ఈశ్వరయ్య, పోలూరు బాలరాజు, దుర్గా, ఈది నరసింహా, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ 2.0 కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలి.









**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 07:** నంద్యాల నియోజకవర్గం వైసీపీ విస్తృతస్థాయి సమావేశం సోమవారం పట్టణంలోని సూరజ్ గ్రాండ్ హోటల్ నందు నంద్యాల జిల్లా ఆధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి అధ్యక్షతన మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, సూపర్ సిక్స్ పథకాలు ఎంతవరకు అమలు చేశారో, రాష్ట్రంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు, ఆర్థిక సమస్యలు వంటి వాటి గురించి ప్రజల వద్దకు వెళ్లి చర్చించి బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం ప్రతి వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు నిర్వహించాలని, జగన్ 2.0 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ కార్యక్రమంలో నేతలు పిలుపు నిచ్చారు.

సమావేశంలో నంద్యాల జిలా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ.... సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయలేదని, బాబు ష్యూరిటీ... మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని ప్రతి నాయకుడు, కార్యకర్త నియోజకవర్గ స్థాయిలో ముండల స్థాయిలో, గ్రామ స్థాయిలోకి వెళ్లి క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై చర్చించాలని బాబు ప్రజలకు చేసిన మోసాలను వివరించాలని పార్టీ కోసం సైనికులుగా పనిచేయాలని కోరారు. రాష్ట్ర ప్రజల కోసం, పార్టీ భలోపేతం కోసం, మరోసారి వై.ఎస్ జగన్మోహన్రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసుకొనేందుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు కావాలంటే మరోసారి వైఎస్సార్ పార్టీని గెలిపించాలని ప్రజలకు తెలియజేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, సంపద సృష్టిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలను మోసం చేశారని అన్నారు. కరోనా కాలంలో కూడా జగన్ మోహన్రెడ్డి ప్రజలకు అండగా నిలిచి వారి ఆరోగ్యం కోసం కృషిచేశారని, అదే విధంగా సంక్షేమ పథకాలను ఆమలు చేశారని తెలిపారు. చంద్రబాబు నాయుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి కంటే ఎక్కువ పథకాలను ఇస్తానని నమ్మబలికి ప్రజలను నట్టేట ముంచారని విమర్శించారు. బాబు ష్యూరిటీ భవిషత్తుకు గ్యారంటీ అని అధికారంలోకి వచ్చాడని,




నేడు అన్ని గ్రామాల్లో ప్రజల్లో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ అన్నారు. చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడని తెలిసీ కూడా ప్రజలకు పట్టం కట్టారని ఇప్పుడు మోసం పోయారని విమర్శించారు. నంద్యాల నియోజకవర్గంలో శిల్పా సేవాసమితి ఆధ్వర్యంలో చేపడుతున్న శిల్పా సహకార్, మినరల్ ప్లాంట్స్, మహిళా బ్యాంక్ లను నిర్వహించకుండా ఆడుకుంటూ వాటికి నోటీసులు ఇచ్చారని, వివిధ సేవా కార్యక్రమాలను ఆడ్డుకోవడం ఎంతో దుర్మార్గమైన చర్యలని, చేతనైతే తమ కంటే మించిన సేవాకార్యక్రమాలను చేపట్టాలని కోరారు. ఎవరు అడ్డుకున్నా శిల్పా సేవాసమితి సేవలను నిరంతరంగా నిర్వహిస్తామని తెలిపారు. రెడ్ బుక్ రాజ్యాంగం అములు చేస్తూ వైసీపీ నాయకులను, కార్యకర్తలను ఇబ్బందులు పెడుతున్నారని ఇక్కడ ఎవ్వరూ రెడ్ బుక్ పాలనకు భయపడే ప్రసక్తేలేదని కార్యకర్తలకు, నాయకులకు అభయమిచ్చారు. అధికారం ఎప్పుడు ఎవ్వరికీ శాశ్వతం కాదని కూటమి నాయకులు గుర్తు చే సుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమపై దృష్టి పెట్టాలని సూచించారు. పార్టీని భలోపేతం చేసుకోవాలని, పార్టీని పునర్నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, నంద్యాల జిల్లా పరిశీలకురాలు ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, రాష్ట్ర మాజీ మార్ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీ సా,



ఎంపీపీ శెట్టి ప్రభాకర్, నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్ బాష, మున్సివల్ వైస్ చైర్మన్లు, వైసీపీ నాయకుడు ప్రహల్లాదరెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్లు, నంద్యాల నియోజకవర్గ వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.






## ఘనంగా ముగిసిన మొహరం వేడుకలు..!

**ఆంధ్ర ప్రగతి మహానంది జులై 07:**

మహానంది మండలం గాజులపల్లి గ్రామంలో మొహర్రం వేడుకలు సోమవారం ఘనంగా ముగిశాయి. మొహరం నెల ప్రారంభంలో పీర్లను పీర్ల మకానాల్లో కొలువు తీర్చి ప్రత్యేక ఫాతెహాలు నిర్వహించారు. గ్రామంలో పీర్ల పండుగను కులమతాలకు అతీతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. తెల్లవారుజామున పెద్ద సరిగెత్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీర్ల స్వాములకు ప్రజలు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, కాయ కర్పూరాలు సమర్పించారు. అనంతరం పీర్ల స్వాములను రంగురంగుల దట్టీలు, వెండి ఆభరణాలు, పూలతో పీర్లను అలంకరించి, గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన అగ్ని గుండాల వద్ద పిల్లలు, పెద్దలు ఆనందోత్సాహాలతో గడిపారు.సోమవారం సాయంత్రం పీర్లు ఏటికి వెళ్లే కార్యక్రమం ప్రారంభం కాగా యువకులు రంగులు చల్లుకుంటూ సందడి చేశారు.దారి పొడవునా భక్తులు పీర్ల స్వాములకు చక్కెర చదివింపులు సమర్పించారు.పీర్ల చావిడిల వద్ద కొలువుదీరిన పీర్లను తప్పెట్లు, వాయిద్యాలతో ఏటికి సాగనంపారు.

## డ్రోన్ ద్వారా తక్కువ సమయంలో పురుగుల మందు పిచికారి.

**- మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని.**



**ఆంధ్ర ప్రగతి మహానంది జులై 07:** డ్రోన్ల ద్వారా రైతులు తక్కువ సమయంలో ఎకరాకు ఆరు నిమిషాల్లో పురుగుల మందు పిచికారి చేయవచ్చు అని మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని పేర్కొన్నారు.

సోమవారం మహానంది మండలం సీతారామపురం గ్రామంలో రాష్ట్రీయ కృషి వికాస యోజన పథకం కింద డ్రోన్ పరికరాన్ని భువన రైతు గ్రూప్ కి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... డ్రోన్ల ద్వారా తక్కువ సమయంలో పిచ్చికారి చేయడంతో వల్ల పురుగులు, తెగుళ్ళ నివారణ సమర్థవంతంగా చేయవచ్చు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కొరకు 80 శాతం సబ్సిడీతో రూ 7,84, 000 లతో డ్రోన్లను అందజేయడం అభినందనీయం అన్నారు.ప్రతి రైతు వీటి వినియోగాన్ని పెంచుకొని, ఆధునిక వ్యవసాయం వైపు మొగ్గు చూపాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి ,ఈఓఆర్డి నాగేంద్రుడు ,గ్రామాల వ్యవసాయ విస్తరణాధికారులు , గ్రామ వ్యవసాయ సహాయకులు, భువన రైతు గ్రూపు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రజా అర్జీల పరిష్కారంలో నాణ్యత పెరగాలి.

**రెవెన్యూ, రీసర్వే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించండి. -జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై, 07:**

ప్రజా అర్జీల పరిష్కారంలో నాణ్యతను పెంచి అర్జీదారులు సంతృప్తి చెందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రజా పరిష్కార వేదికకు వచ్చే అర్జీదారుల సమస్యల పరిష్కారంలో అధికారులు మెరుగైన దృష్టి సారించాలన్నారు. జిల్లాలో రెవెన్యూ, రీసర్వే అంశాలపై ఎక్కువ శాతం ఫిర్యాదులు రావడం జరుగుతుందని అందుకు ఆర్డీఓలు, తహశీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ హెచ్చరించారు. ముఖ్యంగా ఆర్డీఓలు ప్రతి రోజూ తహశీల్దార్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఎ వెళ్లకుండా పరిష్కరించేలా చూడాలన్నారు. రీఓపెన్, గడువులోపల అర్జీలపై నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయం నుండి సమీక్ష చేయడం జరుగుతుంది కాబట్టి వాటి పరిష్కారంలో జాప్యం



లేకుండా చూడాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా ప్రజా పరిష్కార వేదికకు వచ్చే విభిన్న ప్రతిభావంతుల కోసం 3 సహాయకులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని దరఖాస్తులు1. మిడ్తూరు మండలం, మిడ్తూరు గ్రామానికి చెందిన టి.వెంకట లక్ష్మమ్మ తన భర్త చనిపోయి రెండు సంవత్సరాలు అయ్యిందని తనకు వితంతు పెన్షన్ మంజూరు చేసేలా చూడాలని కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు. 2. బనగానపల్లె మండలం, నందవరం గ్రామానికి చెందిన టంగుటూరి చిన్న సత్యనారాయణ రెడ్డి సర్వే నెం.779లో 3.15 సెంట్ల స్థలం కొనుగోలు చేయడం జరిగిందని, కానీ రిజిస్ట్రేషన్ సమయంలో సదురు సర్వే నెంబరు డిజిటల్ లాక్ తొలగించగలరని కలెక్టర్ కు అర్జీ సమర్పించారు. 3. ఉయ్యాలవాడ మండల, ఉయ్యాలవాడకు చెందిన టి.రామా నాయుడుకు ఇంజేడు గ్రామంలో 2.15 ఎకరాల పొలం ఉండగా, రీసర్వేలో అనంతరం ఇంకొక రైతు పొలం కలిపి ఆన్లైన్ లో నమోదు చేయడం ద్వారా తల్లికి వందనంకు చెందిన నగదు జమ కాలేదని, కావున రీసర్వే చేసి ఇంకొకరి పొలాన్ని తొలగించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో 221 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. సదురు సమస్యలన్నింటినీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లికి వందనం, అన్నదాత పథకం అర్హులైన లబ్ధిదారులకు అందజేయండి.

**డెంగ్యూ నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి.**

**పి4 మార్గదర్శిగా జిల్లా అధికారులు నమోదు కావాలి. -జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి·**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై, 07:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తల్లికి వందనం, అన్నదాత సుఖీభవకు పథకాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు అందజేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, డెంగ్యూ, పి4 మార్గదర్శి-బంగారు కుటుంబాలపై అధికారులకు కలెక్టర్ సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.....రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తల్లికి వందనం రెండవ విడత జాబితాను ఈ నెల 10వ తేదిలోపు సిద్ధం చేయాలన్నారు. నూతంగా అంగన్వాడీ నుండి ఒకటవ తరగతి, ఐదవ తరగతి నుండి ఆరవ తరగతిలో




నూతనంగా చేరిన విద్యార్థిని, కూడా జాబితాలో చేర్చి తల్లికి వందనం అందేలా చూడాలన్నారు. అందుకు తల్లి బ్యాంకు ఖాతా, ఆధార్ కు అనుసంధానం అయ్యిందో లేదో తనిఖీ చేసుకోవాలన్నారు. అదే విధంగా మండల పరిధిలో మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు ఎటువంటి సాంకేతిక సమస్యలు ఉన్న గ్రామ సచివాలయ కోఆర్డినేటర్ దృష్టికి తేవాలన్నారు.అన్నదాతకు సంబంధించి పెండింగ్ ఈనామ్ భూముల వివరాలను తహశీల్దార్, ఆర్డీఓలు సంబంధిత సైట్ లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

జిల్లాలో ఎక్కువ శాతం వర్షాలు పడుతున్న నేపథ్యంలో నీటి నిల్వలు ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా విష జ్వరాల పట్ల కూడా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అందుకు ఎంపిడిఓలు క్షేత్ర స్థాయిలో పర్యటించి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. అంతేకాకుండా పారిశుద్ధ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.పి4 (పబ్లిక్-ప్రైవేటు-పీపుల్స్-పార్ట్నర్ షిప్) సంబంధించి ఆగస్టు 15వ తేది నాటికి జిల్లాలో నమోదైన బంగారు కుటుంబాలకు చేయూతను ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా జిల్లా అధికారులు కూడా మార్గదర్శులుగా నమోదై బంగారు కుటుంబాలకు అవసమైన చేయూతను అందజేయాలన్నారు.

వివిధ శాఖలకు సంబంధించి వార్త పత్రికల్లో వచ్చే ప్రతికూల అంశాలపై జిల్లా అధికారులు సంబంధిత మండల అధికారుల నుండి సరైన వివరణ తీసుకోవాలన్నారు.

సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ తెలంగాణ జాగీరా

## ఎందుకీ అహంకారం - బండి ప్రశ్న

## మీడియాపై దాడి చేస్తే సహించమని హెచ్చరిక




జగిత్యాల, **జూలై7 ఆంధ్ర ప్రగతి**: తెలంగాణ కేసీఆర్ జాగీరా అంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. కేసీఆర్ కొడుకు కెటిఆర్‌కు అహంకారం తగ్గలేదన్నారు. అధికారం పోయినా నిజాలు గుర్తించకుండా ఇంకా అహంకారం ప్రదర్శిస్తే కుదరదని అన్నారు. వాడు వీడు అని తిడితే కేసీఆర్ కుటుంబం కార్లను కూడా తిరగనివ్వమన్నారు. రాధాకృష్ణ రాసింది ముమ్మాటికీ వాస్తవమని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఆంధ్రజ్యోతి సంస్థలపై బీఆర్ఎస్ శ్రేణులు దాడులు చేసే అవకాశం ఉన్నట్లు వచ్చిన వార్తలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆంధ్రజ్యోతి రాసిన కథనం వాస్తవమని..అన్నారు. తెలంగాణకు ముందు తెలంగాణ తరువాత కేసీఆర్ కుటుంబ ఆస్తులు ఎంత అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబానికి వేలకోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయన్నారు. కేసీఆర్ కుటుంబం తెలంగాణ ఉద్యమంలో ఎన్ని లాఠీ దెబ్బలు తిన్నదంటూ కేంద్రమంత్రి ప్రశ్నల వర్షం కురిపించారు. నా కుమారుడు కాస్ట్లీ బట్టలు వేసుకుంటే కేటీ–ఆర్ ఓర్వలేకపోయారు. నా కుమారుడు స్థాయి కంటే కేటీఆర్‌ది తక్కువ స్థాయి. కేసీఆర్ ఉద్యమం చేయకపోయినా ఆంధ్రజ్యోతి రాసింది. కేసీఆర్ తాగి ఫామ్‌హౌస్‌లో పడుకుంటే ఉద్యమాన్ని మీడియా నడిపింది. అప్పుడు ఆంధ్రజ్యోతి మంచిది అయింది. ఇప్పుడు చెడ్డది అయిందా. తెలంగాణ రావాలని కేసీఆర్‌కు మద్దతు తెలిపిన ఏబీఎన్ మీద దాడి చేసి చూడు నీ బీఆర్ఎస్ భవన్‌ను ఏం చేస్తామో తెలుస్తుంది' అంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు. దాడి చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. బీఆర్ఎస్‌కు ఛానల్ ఉందని.. ఆ ఛానల్‌కు చుక్కలు చూపిస్తామంటూ వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని స్థాయిలో ఉందని కేంద్రమంత్రి బండి విరుచుకుపడ్డారు. కాంగ్రెస్‌కు కేసీఆర్ కుటుంబం మీద ఎందుకు అంత ప్రేమ ఉందని నిలదీశారు. కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్టు చేయడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు ఈ వ్యవహారంపై బీజేపీ నూతన అధ్యక్షులు రామచందర్ రావు కూడా స్పందించారు. బీఆర్ఎస్ నేతలు బరితెగించి వ్యవహరిస్తున్నారని
మండిపడ్డారు. మీడియా సంస్థలపై దాడి చేశారో ఖబడ్దార్.. టీ– న్యూస్ అంతు చూస్తామంటూ హెచ్చరించారు.

## జూబ్లీహిల్ గెలుపు కోసం కృషి చేస్తాం: బిజెపిచీఫ్

హైదరాబాద్, **జూలై7 ఆంధ్ర ప్రగతి** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తమకు సవాల్ లాంటిదని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. అయితే ఇక్కడ గెలుపు లక్ష్యంఆ తమ వ్యూహాలు ఉంటాయని అన్నారు. బలమైన ప్రతిపక్షం ఉంటే ఉపఎన్నికల్లో అధికార పార్టీ గెలవదన్నారు. గతంలో స్థానిక సంస్థల ఎన్నికలపై భాజపా ఫోకస్ చేయలేదని చెప్పారు. ఈసారి దృష్టి సారిస్తామని.. 25 రోజుల్లో పూర్తిస్థాయి రాష్ట్ర కమిటీని ప్రకటిస్తామని తెలిపారు. రాష్ట్ర కమిటీ కూర్పుపై ముఖ్య నేతలతో చర్చిస్తామని చెప్పారు. అందులో అన్ని సామాజికవర్గాలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. భాజపాలో వర్గాలేమీ లేవని.. అందరం పార్టీ లైన్‌లో కలిసికట్టుగా వెళ్తామని వివరించారు. జూబ్లీహిల్స్‌లో బలమైన అభ్యర్థిని రంగంఓలకి దింపుతామని అన్నారు. ఎట్టి పరిస్తితుల్లోనూ గెలుపు లక్ష్యంగాపనిచేస్తామని అన్నారు.

# హిమాచల్‌లో తగ్గని వరద ఉధృతి

## వరదనీటిలో మునిగిన సహకార బ్యాంక్

సిమ్లా, **జూలై7 ఆంధ్ర ప్రగతి**): హిమాచల్ ప్రదేశ్‌ను వరదలు ముంచెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర సహకార బ్యాంకు నీట మునిగింది. దీంతో లక్షల్లో నగదు, లాకర్లలో దాచిన నగలు, విలువైన పత్రాలు పాడైనట్లు భావిస్తున్నారు. దీంతో కోట్లలో నష్టం జరిగినట్లు– అంచనా వేస్తున్నారు. మండి జిల్లాలోని తునాగ్‌లో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు చాలా ప్రసిద్ధి. సమీపంలోని పట్టణాలకు చెందిన వందలాది మంది వ్యాపారులు, వేలాది మంది ఖాతాదారులు తమ డబ్బును ఈ బ్యాంకులో డిపాజిట్ చేస్తుంటారు. నగదుతోపాటు– నగలు, విలువైన పత్రాలను బ్యాంకు లాకర్లలో దాచుకున్నారు. కాగా, జూన్ 20 నుంచి జూలై 6 వరకు హిమాచల్ ప్రదేశ్‌లో భారీ వర్షాలు కురిశాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రాన్ని 23 ఆకస్మిక వరదలు ముంచెత్తాయి. వర్షాలు, వరదలకు మండి జిల్లా అతలాకుతలమైంది. ఈ నేపథ్యంలో తునాగ్ మార్కెట్ ప్రాంతంలోని రెండతస్తుల బిల్డింగ్‌లో ఉన్న రాష్ట్ర సహకార బ్యాంకు వరద నీటిలో పూర్తిగా మునిగిపోయింది. నీటి ప్రవాహం ఉధృతికి ఒక షట్టర్ పైకి లేచింది. మరో రెండు షట్టర్‌లు వంకరపోయాయి. మరోవైపు వరద నీటి వల్ల ఆ బ్యాంకులోని లక్షలాది నగదుతోపాటు– లాకర్లలో ఉన్న నగలు, డబ్బు, ఇతర పత్రాలు పాడై ఉంటాయని బ్యాంకు అధికారులు భావిస్తున్నారు. కోట్లలో నష్టాన్ని అంచనా వేస్తున్నారు. దీంతో వ్యాపారులు, కస్టమర్లు ఆందోళన చెందుతున్నారు. వరదల వల్ల ఆ బ్యాంకు నుంచి కొట్టు–కుపోయిన విలువైన వస్తువులు చోరీ కాకుండా ఉండేందుకు స్థానికులు అక్కడ కాపలా ఉన్నారు.

# ఆరునెలల్లోనే తాగునీటి ప్రాజెక్ట్ పూర్తి

## మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడి



అనంతపురం, **జూలై7 ఆంధ్ర ప్రగతి**

ఏపీలో ఎక్కడా లేని విధంగా ఆరునెలల్లోనే తాగునీటి ప్రాజెక్ట్ పూర్తి చేశామని మంత్రి పయ్యావుల కేశవ్ వ్యాఖ్యానించారు. సోమవారం ఉరవకొండలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని మంత్రి పయ్యావుల కేశవ్ మీడియాతో మాట్లాడారు. ఉరవకొండ నియోజకవర్గంలో తాగునీటి సమస్యని శాశ్వతంగా పరిష్కరించామని తెలిపారు. ఉరవకొండ పట్టణానికి తాగునీరు అందించేందుకు జనవరి ఒకటోవ తేదీన తాగునీటి పైప్‌లైన్ పనులు ప్రారంభించామని మంత్రి పయ్యావుల కేశవ్ గుర్తుచేశారు. పనులు పూర్తి చేసి ప్రాజెక్ట్‌ని నేడు ప్రారంభించామని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. రూ.22కోట్లతో కేవలం ఆరునెలల్లోనే తాగునీటి ప్రాజెక్ట్ పూర్తిచేశామని తెలిపారు. ఆరోజే తాను చెప్పానని.. తనను గెలిపించిన ప్రజలకు సేవకుడిగా పని చేస్తానని అన్నారు. ఈ రోజు ఏన్నో ఏళ్ల సమస్యకు పరిష్కారం చూపించానని చెప్పుకొచ్చారు. వైసీపీ నేత వై. విశ్వేశ్వర్ రెడ్డి ఒక అసమర్థుడని చెప్పడానికి ఇదే నిదర్శనమని మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు.

-------------

# జ్యోతి మల్హోత్రాకు కేరళ రాచమర్యాదలు

## పర్యాటక ప్రభావశీలుల జాబితాలో ఎంపిక -ఆర్‌టిఐ ద్వారా బయటపడ్డ నిజం

తిరువనంతపురం, **జూలై7 ఆంధ్ర ప్రగతి**

పాకిస్థాన్ గూఢచారి జ్యోతి మల్హోత్రాకు సంబంధించిన వార్త మరోసారి జాతీయ స్థాయిలో రచ్చ చేస్తోంది. కేరళ రాష్ట్రంలో ఆమెకు రాచమర్యాదలు జరిగినట్లు–గా తాజాగా ఆర్టీఐ ద్వారా వెల్లడైంది. కేరళను ప్రపంచ పర్యాటక కేంద్రంగా ప్రోత్సహించడానికి ఎంపిక చేసిన 41 మంది ప్రభావశీలుల జాబితాలో జ్యోతి కూడా ఉండడం విశేషం. కేరళ ప్రభుత్వం ఆమెకు నిధులు సమకూర్చినట్లు–గా ఆర్టీఐ విచారణలో వెల్లడైంది. పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత హర్యానాకు చెందిన జ్యోతి మల్హోత్రాను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈమె పాకిస్థాన్‌కు గూఢచర్యగా పని చేసినట్లు–గా గుర్తించారు. పాకిస్థాన్ అధికారులతో చెట్టాపట్టాల్ వేసుకుని తిరిగినట్లుగా కనిపెట్టారు. అంతేకాకుండా వాళ్ల మద్దతుతో మూడు సార్లు పాకిస్థాన్‌ను కూడా చుట్టివచ్చింది. అక్కడ ప్రత్యేక ఏర్పాటు– కూడా చేశారు. ఇక తాజాగా ఆమెకు సంబంధించిన వార్త కలకలం రేపుతోంది. పర్యాటక రంగాన్ని



ప్రోత్సహించేందుకు కేరళ ప్రభుత్వం 41 మంది ఇన్‌ఫ్లుయెన్సర్లను నియమించుకుంది. అందులో జ్యోతి మల్హోత్రాను కూడా ఎంపిక చేసి ఆమెకు ట్రావెల్, భోజన వసతులు కల్పించింది. వీడియోలు తీసుకునేందుకు ఆమెకు ప్రత్యేక మనుషులను కూడా ప్రభుత్వం ఏర్పాటు– చేసింది. సమాచార హక్కు చట్టం కింద ఈ విషయం వెలుగులోకి వచ్చింది.

తాజాగా ఈ వ్యవహారంపై రచ్చ రేపుతోంది. ప్రభుత్వంపై విపక్షాలు మండిపడుతున్నాయి. పరిశీలన లేకుండా ఒక విదేశీ గూఢచారిని ఎలా నియమించుకుంటారని ఆరోపించాయి. ఇక ప్రతిపక్షాల విమర్శలపై కేరళ పర్యాటక మంత్రి పీఏ మహమ్మద్ రియాస్ స్పందించారు. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు ఇతర ఇన్‌ఫ్లుయెన్సర్లతో పాటు– జ్యోతిని కూడా ఆహ్వానించినట్లు– చెప్పారు. ఇది కేరళ పర్యాటకాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతోనే చేసిన ప్రయత్నమన్నారు. మంచి ఉద్దేశంతో చేసిన కార్యక్రమమని.. కానీ ఆమె గూఢచారి అని ముందుగా తెలుసుకోవడం ఎవరికీ సాధ్యపడదన్నారు.జ్యోతి మల్హోత్రా... కేరళలో కొచ్చి, కన్నూర్, కోజికోడ్, అలప్పుజ, మున్నార్, తిరువనంతపురం ప్రాంతాలను సందర్శించింది. ఈ వీడియోలను తన యూట్యూబ్ ఛానల్‌తో పాటు– పలు సోషల్ మీడియా ఎ÷–లాట్‌ఫారాల్లో షేర్ చేసింది. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత మే నెలలో ఆమెను అరెస్టు చేశారు. పహల్గామ్ ఉగ్రదాడికి ముందు జ్యోతి మల్హోత్రా పాకిస్థాన్‌ను సందర్శించినట్లుగా పోలీసుల విచారణలో తేలింది.

# దలైలామాకు భారతరత్న ఇవ్వాలి

## ఎంపిల సంతకాల సేకరణ దలైలామా 90వ పుట్టిన రోజు వేడుకలు

## ప్రధాని శుభాకాంక్షలపై చైనా అభ్యంతరం

న్యూఢిల్లీ, **జూలై7 ఆంధ్ర ప్రగతి** దలైలామా భారతరత్న నామినేషన్‌కు మద్దతుగా సంతకాల సేకరణ చేపట్టేందుకు పదిమంది సభ్యుల కమిటీ ఏర్పాటయింది. ఇంతవరకూ వివిధ పార్టీలకు చెందిన సుమారు 80 మంది ఎంపీల సంతకాలను సేకరించింది. రాబోయే రోజుల్లో దీనిని ప్రధాన మంత్రికి, రాష్ట్రపతికి సమర్పించనుంది. దీనిపై రాజ్యసభ ఎంపీ సుజీత్ కుమార్ మాట్లాడుతూ, దలైలామాకు భారతరత్న ఇవ్వాలని కోరుతూ 80 మంది ఎంపీలు విజ్ఞానపత్రంపై సంతకాలు చేశారని, 100 మంది ఎంపీల సంతకాలు పూర్తికాగానే దానిని సమర్పిస్తామని చెప్పారు. సంతకాలు చేసిన వారిలో విపక్ష పార్టీల ఎంపీలు సైతం ఉన్నారని చెప్పారు. దలైలామాకు భారతరత్న ఇవ్వాలంటూ చేపట్టిన సంతకాల ప్రచారానికి పలువురు ఎంపీలు ముందుకు రాగా, కొందరు తమ ప్రచారానికి మద్దతు తెలుపుతూ వీడియో సందేశాలు పంపారని



తెలిపారు. పార్లమెంటు– ఉభయసభలను ఉద్దేశించి దలైలామా మాట్లాడేందుకు అనుమతించాలని కోరుతూ లోక్‌సభ, రాజ్యసభ స్పీకర్లకు లేఖలు రాయనున్నట్లు– చెప్పారు. బౌద్ధమతాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తున్న దలైలామా 90వ పుట్టినరోజు వేడుకలు హిమాచల్‌ప్రదేశ్‌లో ఆదివారం ఘనంగా జరిగాయి. ప్రపంచ దేశాల నుంచి వేలాదిగా బౌద్ధ భిక్షువులు పాల్గొన్నారు. ఇదిలావుంటే

భారత్–చైనా మధ్య ఇటీవల కాలంలో దలైలామా వారసుడి అంశం చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామా 90వ జన్మదిన వేడుకలు హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలలో అట్టహాసంగా జరగ్గా.. ప్రధాని నరేంద్రమోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే జన్మదిన వేడుకలకు భారత ప్రతినిధులు హాజరయ్యారు. వీటిపై చైనా అభ్యంతరం వ్యక్తంచేసింది. టిబెట్ సంబంధిత అంశాలపై బీజింగ్ అభిప్రాయాలను న్యూదిల్లీ పరిగణనలోకి తీసుకోవాలని వ్యాఖ్యానించింది. దలైలామాకు మోదీ శుభాకాంక్షలు చెప్పడంపై మీడియా అడిగిన ప్రశ్నకు చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి మావోనింగ్ స్పందించారు. టిబెట్ సంబంధిత వ్యవహారాలపై చైనా వైఖరి స్థిరంగా, స్పష్టంగా ఉంది. ఇది అందరికీ తెలుసని వ్యాఖ్యానించారు.

# గర్భిణికి ఆర్మీ డాక్టర్ డెలివరీ

## రైల్వే ప్లాట్‌ఫామ్‌పైనే డెలివరీ పూర్తి -డాక్టర్‌ను అభినందిస్తూ పలువురు ప్రశంసలు

లక్నో, **జూలై7 ఆంధ్ర ప్రగతి** ఉత్తర ప్రదేశ్‌లోని ఝాన్సీలో మనసుకు హత్తుకునే సంఘటన ఒకటి చోటు
చేసుకుంది. రైల్వే స్టేషన్‌లో నొప్పులతో బాధపడుతున్న గర్భిణికి ఓ ఆర్మీ డాక్టర్ డెలివరీ చేశాడు. అది కూడా హెయిర్ క్లిప్, కత్తి ఉపయోగించి ఆమెకు డెలివరీ చేశాడు. సదరు మహిళ పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. వివరాల్లోకి వెళితే.. ఓ గర్భిణి శనివారం పన్వేల్ - గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలులో బరబంకీకి వెళుతోంది. రైలు ఝాన్సీ రైల్వే స్టేషన్‌కు సమీపిస్తున్న సమయంలో ఆమెకు నొప్పులు మొదలయ్యాయి.

ఈ విషయం రైల్వే అధికారుల దృష్టికి వెళ్లింది. ఈ నేపథ్యంలోనే ఓ లేడీ చెకింగ్ స్టాఫ్, ఆర్మీ డాక్టర్ రోహిత్ బచ్‌వాలా గర్భిణికి సాయం చేయడానికి రంగంలోకి దిగారు. వీరితో పాటు మరికొంతమంది కూడా సాయం చేయడానికి ముందుకు వచ్చారు. గర్భిణిని ఝాన్సీ రైల్వే స్టేషన్‌లో కిందకు దింపారు. ఆలస్యం చేస్తే ఇబ్బంది అవుతుందని భావించిన డాక్టర్.. గర్భిణికి ప్లాట్ ఫామ్‌పైనే కాన్పు చేయటం మొదలెట్టాడు. ఓ హెయిర్ క్లిప్, కత్తి సాయంతో విజయవంతంగా ఆమెకు ఆపరేషన్ పూర్తి చేశాడు. దీంతో ఆ గర్భిణి పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆ ఫొటోలపై స్పందిస్తున్న నెటిజన్లు.. గర్భిణికి కాన్పు చేసిన ఆర్మీ డాక్టర్‌పై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇక, రోహిత్ బచ్‌వాలా మీడియాతో మాట్లాడుతూ.. 'సరైన వైద్య పరికరాలు లేకపోవటంతో.. అందుబాటులో ఉన్న



వాటితోటే డెలివరీ చేయాల్సి వచ్చింది. హెయిర్ క్లిప్, కత్తి సాయంతో డెలివరీ పూర్తయిందని చెప్పుకొచ్చాడు. అనంతరం తల్లీబిడ్డను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. హైదరాబాదీ అయిన ఆర్మీ డాక్టర్ రోహిత్ బచ్‌వాలాను ఇండియన్ ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది మెచ్చుకున్నారు. రోహిత్ బచ్‌వాలా వృత్తికి సంబంధించి సమయస్ఫూర్తిని ప్రదర్శించారని, విధి నిర్వహణపట్ల తనకున్న నిస్వార్థమైన నిబద్ధతను చాటుకున్నారని కొనియాడారు. రోహిత్ బచ్‌వాలా ఈ నెల 5న ఝాన్సీలోని మిలిటరీ ఆస్పత్రిలో విధులు ముగించుకుని తన స్వస్థలం హైదరాబాద్‌కు వచ్చేందుకు ఝాన్సీ రైల్వేస్టేషన్‌కు చేరుకున్నారు. అక్కడ



హైదరాబాద్‌కు వెళ్లే రైలు కోసం వేచి ఉండగా.. ఓ మహిళ పురిటి నొప్పులు భరించలేక అల్లాడుతుండటాన్ని గమనించి డెలివరీ చేశారు. ఎలాంటి పరికరాలు లేకున్నా కేవలం హెయిర్ క్లిప్, పాకెట్ నైఫ్‌తో డెలివరీ చేసి తల్లీబిడ్డల ప్రాణాలు కాపాడారు. దాంతో వైద్యుడిపై ప్రశంసల జల్లు కురుస్తోంది. తర్వాత తన రైలు రావడంతో డాక్టర్ రోహిత్ బచ్‌వాలా హైదరాబాద్‌కు బయలుదేరాడు. సమయానికి స్పందించి తల్లీబిడ్డల ప్రాణాలు నిలబెట్టిన ఆర్మీ డాక్టర్‌పై రైల్వే సిబ్బంది, ప్రయాణికులు ప్రశంసలు కురిపించారు. ఈ విషయం తెలుసుకున్న ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది కూడా తాజాగా ఆయనను మెచ్చుకున్నారు.

# ముంబై దాడుల్లో నా పాత్ర ఉంది

## పాక్ సైన్యానికి నేనో నమ్మిన బంటుని -విచారణలో వెల్లడించిన తహవ్వూర్ రాణా ?

న్యూఢిల్లీ, **జూలై7 ఆంధ్ర ప్రగతి**ముంబై పేలుళ్ల కేసులో ప్రధాన నిందితుడు తహవ్వూర్ హుస్సేన్ రాణా నేరాంగీకరణ జరిగినట్లు సమాచారం. ప్రస్తుతం అతను ఎన్ఐఏ కస్టడీలో ఉన్నారు. ఈ సందర్భంగా తహవ్వూర్‌ను ఎన్ఐఏ అధికారులు విచారిస్తున్నారు. విచారణ సందర్భంగా అతడు ముంబై ఉగ్రదాడి వెనుక తన పాత్రను అంగీకరించినట్లు తెలిసింది. ఈ మేరకు సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా ఇండియా టుడే వెల్లడించింది. ఢిల్లీలోని తీహార్ జైలులో ఎన్ఐఏ కస్టడీలో ఉన్న తహవ్వూర్ విచారణలో.. తాను పాకిస్థాన్ సైన్యానికి నమ్మకమైన ఏజెంట్‌ను అని చెప్పినట్లు– సదరు నివేదిక వెల్లడించింది. అంతేకాదు తాను, తన స్నేహితుడైన డేవిడ్ హెడ్లీకి పాక్‌కు చెందిన లష్కరే తోయిబాతో సంబంధాలు ఉన్నట్లు– కూడా అంగీకరించినట్లు– సదరు వర్గాలు తెలిపాయి. ఈ ఉగ్ర సంస్థ ప్రధానంగా గూఢచారి నెట్‌వర్క్‌గా పనిచేస్తుందని కూడా రాణా ఎన్ఐఏకి చెప్పినట్లు సమాచారం. ముంబై పేలుళ్ల కేసులో రాణా ప్రధాన నిందితుడు. అతడు పాకిస్థాన్ సంతతికి చెందిన కెనడా పౌరుడు. ముంబై ఉగ్రదాడి కుట్రదారు డేవిడ్ కోల్‌మాన్ హెడ్లీతో తహవూర్ రాణాకు సన్నిహిత సంబంధాలున్నాయి. ఇద్దరూ కలిసి ఉగ్రదాడికి ప్రణాళిక రచించారు. దాడి అనంతరం అమెరికాకు పారిపోయాడు. 2009లో రాణాను అక్కడి అధికారులు అరెస్ట్ చేశారు. అప్పటి నుంచి అమెరికాలోని జైలులో శిక్ష అనుభవిస్తున్న రాణాను అగ్రరాజ్యం ఇటీవలే భారత్‌కు అప్పగించింది. ప్రస్తుతం అతడు ఎన్ఐఏ కస్టడీ లో ఉన్నారు. కాగా భారత్‌లో అక్రమంగా చొరబడిన 10 ఉగ్రవాదులు 2008 నవంబర్ 26న తమ నరమేథం మొదలుపెట్టారు. రెండు లగ్జరీ హోటళ్లు, రైల్వేస్టేషన్, జెవిస్ సెంటర్ ఇలా నాలుగు వేర్వేరు ప్రాంతాల్లో ఏకంగా 60 గంటలపాటు– సాగిన నరమేథంలో 166 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో పలువురు భద్రతాసిబ్బంది కూడా ఉన్నారు. భద్రతా బలగాల దాడిలో 9 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. మరో ఉగ్రవాది కసబ్‌ను ప్రాణాలతో పట్టుకున్నారు. ఆ తర్వాత అతడికి ఉరిశిక్ష విధించారు.

-------

# టీమిండియా సమష్టి విజయం





మొదటి టెస్ట్ మ్యాచ్‌లో ఓడిపోయిన తర్వాత శుభ్‌మన్ గిల్, జట్టుపై తీవ్ర ఒత్తిడి ఏర్పడింది. దీనికి తోడు ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్ లో జస్ప్రీత్ బుమ్రా కూడా ఆడలేదు. ఆ తర్వాత భారత్ బౌలింగ్‌పై అనేక ప్రశ్నలు తలెత్తాయి. వారు 20 వికెట్లు తీసుకోగలరా అని చాలా మందికి అనుమానం. కానీ ఆ అనుమానాలు తప్పని ఆకాష్ దీప్, మహ్మద్ సిరాజ్ నిరూపించారు. అద్భుతమైన బౌలింగ్‌తో ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్‌ను ఓడించారు. ఎడ్జ్‌బాస్టన్‌లో ఇది టీమ్ ఇండియాకు తొలి విజయం. ఈ విజయం టీమిండియా సమష్టి విజయంగా చెప్పాలి. కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ ఆకట్టుకున్నాడు. తన క్లాస్ బ్యాటింగ్‌తో మనస్సులు గెలుచుకున్నాడు. మొదటి ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీ (269) సాధించిన తర్వాత, రెండో ఇన్నింగ్స్‌లో కూడా అదే జోరు కొనసాగించాడు. సెంచరీ (161)తో దుమ్మురేపాడు. ఒక టెస్ట్‌లో అత్యధిక పరుగులు (430) చేసిన మొదటి భారతీయుడు, ప్రపంచంలోనే రెండో బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఈ ఇన్నింగ్స్ కోసం గిల్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది.మొదటి ఇన్నింగ్స్ మూడో ఓవర్లోనే ఆకాష్ దీప్ వరుసగా 2 వికెట్లు తీసి ఇంగ్లాండ్ టాప్ ఆర్డర్‌ను కూల్చివేశాడు. ఆ తర్వాత మహ్మద్ సిరాజ్ కూడా సత్తా చాటాడు. సిరాజ్ లోయర్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్ పని పట్టాడు. మొదటి ఇన్నింగ్స్‌లో సిరాజ్ 6 వికెట్లు, ఆకాష్ దీప్ 4 వికెట్లు తీశారు. రెండో ఇన్నింగ్స్‌లో ఆకాష్ దీప్ టాప్ ఆర్డర్‌ను కూల్చివేశాడు. ఇది విజయానికి ప్రధాన కారణం. రెండో ఇన్నింగ్స్‌లో ఆకాష్ 6 వికెట్లు తీసి మ్యాచ్‌లో తన 10 వికెట్లు పూర్తి చేశాడు. సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ ఒక్కొక్క వికెట్ తీశారు. మొదటి టెస్ట్‌లో భారత్ ఓడిపోవడానికి ఒక కారణం పేలవమైన ఫీల్డింగ్. ఆటగాళ్ళు 8 క్యాచ్‌లు వదిలేశారు, రెండో టెస్ట్‌లో మాత్రం టీమిండియా తప్పులకు అవకాశం ఇవ్వలేదు. ఫీల్డింగ్‌లో పురోగతి కనిపించింది. పరుగులు ఆపడం నుంచి స్లిప్‌లో మంచి క్యాచ్‌లు పట్టడం వరకు అన్నింటా అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. ఈ టెస్ట్‌లో మంచి ఫీల్డింగ్ కూడా విజయంలో ముఖ్యమైన పాత్ర పోషించింది.మొదటి టెస్ట్‌లో రెండు ఇన్నింగ్స్‌లలో భారతదేశం లోయర్ ఆర్డర్ పేలవంగా బ్యాటింగ్ చేసింది. కనీసం పోరాడకుండానే బ్యాట్‌లు ఎత్తేశారు. దీంతో ఇన్నింగ్స్ పేకమేడలా కూలిపోయాయి. ఇది మొదటి టెస్టు ఓటమికి ఒక కారణంగా మారింది. టాప్ ఆర్డర్ బాగా రాణించినప్పటికీ కనీసం వంద పరుగులు కూడా లోయర్ ఆర్డర్ చేయకపోవడం నిరాశ పరిచింది. కానీ రెండో టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో రవీంద్ర జడేజా (89), వాషింగ్టన్ సుందర్ (42) ముఖ్యమైన పాత్ర పోషించారు. మంచి ఇన్నింగ్స్ ఆడి జట్టు భారీ స్కోర్(587)చేయడంలో కీలక పాత్ర పోషించారు. రెండో ఇన్నింగ్స్‌లో కూడా జడేజా 69 పరుగులు చేసి అద్భుతంగా రాణించాడు.రెండు ఇన్నింగ్స్‌లలో ఇంగ్లాండ్ టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్ ఫ్లాప్ అయ్యారు. పిచ్ బ్యాటర్లకు అనుకూలంగా ఉన్నప్పటికీ పరుగులు చేయడంలో వారు ఫెయిల్ అయ్యారు. బౌలర్లకు అంతగా సహకరించని పిచ్‌లోకూడా భారత్ బౌలర్లు అద్భుమతైన బంతులు వేశారు. ఇంగ్లండ్ బ్యాట్స్‌మెన్‌ను బోల్తా కొట్టించారు. టాప్ 4 బ్యాట్స్‌మెన్ గురించి మాట్లాడితే, జాక్ క్రాలీ (19), బెన్ డకెట్ (0), ఓలీ పోప్ (0), జో రూట్ (22) మంచి ప్రారంభం ఇవ్వలేకపోయారు. రెండో ఇన్నింగ్స్‌లో క్రాలీ (0), డకెట్ (25), పోప్ (24), రూట్ (6) త్వరగానే పెవిలియన్‌కు చేరుకున్నారు.

# ట్రిపుల్ సెంచరీ చేసిన వియాన్ ముల్డర్



టెస్టు క్రికెట్లో అరుదైన రికార్డు నమోదైంది. జింబాబ్వే, దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరుగుతున్న రెండవ టెస్ట్‌లో వియాన్ ముల్డర్ ట్రిపుల్ సెంచరీ సాధించి సరికొత్త చరిత్ర సృష్టించాడు. టెస్ట్ రెండవ రోజున సోమవారం నాడు ఆటలో భాగంగా కేవలం 297 బంతుల్లో ట్రిపుల్ సెంచరీ పూర్తి చేసి అరుదైన ఘనత సాధించాడు.వియాన్ ముల్డర్ ప్రపంచంలోనే కెప్టెన్‌గా తన తొలి టెస్ట్‌లోనే ట్రిపుల్ సెంచరీ సాధించిన తొలి ఆటగాడిగా దక్షిణాఫ్రికా బ్యాటర్ నిలిచాడు. తెంబా బావుమా జింబాబ్వేతో జరుగుతున్న ఈ సిరీస్‌లో భాగం కాలేదని, అతని స్థానంలో కేశవ్ మహారాజ్ కు తాత్కాలిక కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు. కానీ గాయం కారణంగా కేశవ్ మహారాజ్ జింబాబ్వేతో రెండవ టెస్ట్‌కు దూరమయ్యాడు. కేశవ్ మహరాజ్ స్థానంలో ముల్డర్ కెప్టెన్సీ పగ్గాలు చేపట్టాడు. ఈ క్రమంలో కెప్టెన్‌గా తన తొలి ఇన్నింగ్స్‌లోనే టెస్టు క్రికెట్ చరిత్రలో ట్రిపుల్ సెంచరీ సాధించిన తొలి బ్యాటర్ గా వియాన్ ముల్డర్ నిలిచాడు. వియాన్ ముల్డర్ చేసింది టెస్ట్ చరిత్రలో రెండవ అత్యంత వేగవంతమైన ట్రిపుల్ సెంచరీ. కాగా ఈ జాబితాలో తొలి స్థానంలో టీమిండియా మాజీ బ్యాటర్ వీరేంద్ర సెహ్వాగ్ ఉన్నాడు. సెహ్వాగ్ ఫాస్టెస్ట్ ట్రిపుల్ సెంచరీ ప్రపంచ రికార్డును బద్దలు కొట్టడానికి వియాన్ ముల్డర్ చాలా దగ్గరగా వచ్చాడు. కానీ సాధ్యం చేసుకోలేకపోయాడు. డాషింగ్ బ్యాటర్ వీరేంద్ర సెహ్వాగ్ 2008లో దక్షిణాఫ్రికా జట్టుపైనే 278 బంతుల్లో ట్రిపుల్ సెంచరీ సాధించాడు. టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇదే ఫాస్టెస్ట్ ట్రిపుల్ సెంచరీ. 17 ఏళ్లు గడిచినా ఈ రికార్డు చెక్కు చెదరలేదు. తాజాగా 297 బంతుల్లో ట్రిపుల్ సెంచరీ సాధించిన దక్షిణాఫ్రికా బ్యాటర్ ముల్డర్ ఈ జాబితాలో రెండవ స్థానంలో నిలిచాడు. వీరి తరువాత మూడో స్థానంలో ఇంగ్లాండ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ ఉన్నాడు. బ్రూక్ గత సంవత్సరం పాకిస్తాన్‌పై 310 బంతుల్లో ట్రిపుల్ సెంచరీ చేయడం తెలిసిందే. దక్షిణాఫ్రికా తరపున ఓ ఇన్నింగ్స్ లో అత్యధిక వ్యక్తిగత స్కోరు చేసిన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ క్రమంలో హాషీం ఆమ్లా 311 పరుగులను దాటేశాడు. టెస్టుల్లో క్వాడ్రపుల్ సెంచరీ చేసిన వెస్టిండీస్ స్టార్ బ్యాటర్ బ్రియాన్ లారా రికార్డుపై కన్నేశాడు.

# ఐసీసీ కొత్త సీఈఓగా సంజోగ్ గుప్తా



అంతర్జాతీయ క్రికెట్ మండలిసంజోగ్ గుప్తాను తమ కొత్త సీఈఓగా నియమించింది. సోమవారం ఆయన దుబాయ్‌లోని ఐసీసీ ప్రధాన కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఐసీసీ హిస్టరీలో ఈ పదవిని చేపట్టిన ఏడో వ్యక్తిగా ఆయన నిలిచారు. సంజోగ్ గుప్తా ఇంతకు ముందు జియోస్టార్ స్పోర్ట్స్, లైవ్ ఎక్స్‌పీరియన్స్ విభాగం సీఈఓగా ఉన్నారు. ఈ కీలక పరిణామంలో ఐసీసీ సంజోగ్‌ను తమ వైపునకు తిప్పుకుంది. ఐసీసీకి ఏడవ సీఈఓగా సంజోగ్ గుప్తా బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు ఆస్ట్రేలియాకు చెందిన జెఫ్ అలార్డైస్ నాలుగేళ్లు సీఈఓగా పనిచేశారు. జనవరిలో అతను రాజీనామా చేసిన తర్వాత ఆ పదవి ఖాళీగా ఉంది.ఐసీసీ సీఈఓ స్థానం కోసం 25 దేశాల నుండి 2,500 కంటే ఎక్కువ దరఖాస్తులు వచ్చాయి. ఐసీసీ ఉపాధ్యక్షుడు ఇమ్రాన్ ఖవాజా నేతృత్వంలోని నామినేషన్స్ కమిటీ 12 మంది అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేసింది. ఆ తర్వాత సీఈఓ స్థానానికి సంజోగ్ గుప్తా పేరును సిఫార్సు చేశారు. ఐసీసీ ఛైర్మన్ జయ్ షా ఆమోదం తెలిపిన తర్వాత, సంజోగ్‌ను ఐసీసీ సీఈఓగా నియమించారు.జియోస్టార్‌లో పనిచేసిన సంజోగ్ గుప్తా ఐసీసీకి మరింత ఆదాయాన్ని తీసుకురాగల వ్యాపార నైపుణ్యాన్ని కలిగి ఉన్నందున సీఈఓగా నియమించి ఉండవచ్చు.క్రీడా వ్యూహాలు, కమర్షియలైజేషన్‌లో సంజోగ్ గుప్తాకు అపారమైన అనుభవం ఉంది. ఇది ఐసీసీకి చాలా ఉపయోగపడుతుందని ఐసీసీ ఛైర్మన్ జయ్ షా అన్నారు. మీడియా రంగం నుంచి ఒక వ్యక్తి ఐసీసీకి సీఈఓ కావడం బహుశా ఇదే మొదటిసారి కావొచ్చు. 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్ గేమ్స్‌లో క్రికెటును చేర్చడం, క్రికెట్ కమర్షియలైజేషన్ నెక్ట్స్ లెవల్ కు వంటి పరిణామాల నేపథ్యంలో సంజోగ్ గుప్తా ఐసిసి చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా బాధ్యతలు స్వీకరించడం గమనార్హం.హాట్‌స్టార్, జియోల బ్రాడ్‌కాస్టింగ్ వ్యాపారాలు విలీనం అయిన తర్వాత ఏర్పడిన జియోస్టార్ సంస్థ చాలా పెట్టుబడులు పెట్టింది. ఈ సందర్భంలో అది ఇషాన్ ఛటర్జీని సీఈఓగా నియమించింది. ఛటర్జీ యూట్యూబ్ ఇండియా అధిపతిగా ఉండి గతేడాది(2024) జియోస్టార్‌లో చేరారు. ఇప్పుడు అతను సీఈఓగా నియమితులయ్యారు.

## శుభమన్ గిల్‌కు బహుమతిగా

# మద్యం బాటిల్



భారత క్రికెట్ యువ సంచలనం శుభమన్ గిల్ ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టెస్టులో అదరగొట్టాడు. మొదటి ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీ సాధించిన గిల్ రెండో ఇన్నింగ్స్‌లో కూడా సెంచరీ చేసి మెరుపులు మెరిపించాడు. ఈ అద్భుతమైన ఆటతీరుకు గాను తనకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ లభించింది. అయితే, సాధారణంగా ఇండియాలో అద్భుతంగా ఆడిన వారికి స్పాన్సర్లు పెద్ద మొత్తంలో డబ్బు చెక్కులు ఇస్తారు. కానీ, ఇంగ్లాండ్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుగా మద్యం లేదా షాంపేన్ బాటిళ్లను బహుమతిగా ఇస్తారు. శుభమన్ గిల్‌కు కూడా అదే ఇచ్చారు. అయితే అతనికి లభించిన మద్యం బాటిల్ ధర రూ.21,000 పైగా ఉండడం ఆశ్చర్యకరమైన విషయం. ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో శుభమన్ గిల్ మొదటి ఇన్నింగ్స్‌లో 269 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 161 పరుగులు చేశాడు. అంటే, ఈ టెస్టులో అతను మొత్తం 430 పరుగులతో టీమిండియా భారీ స్కోర్ చేయడానికి సాయ పడ్డాడు. అతని అద్భుతమైన బ్యాటింగ్ కారణంగా భారత్ ఇంగ్లాండ్‌ను 336 పరుగుల తేడాతో ఓడించింది. గిల్ ఆటను క్రికెట్ నిపుణులు కూడా ప్రశంసించారు. అతడిని ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా సెలక్ట్ చేశారు. గిల్‌కు మెడల్ తో పాటు, ఒక మద్యం బాటిల్ కూడా బహుమతిగా వచ్చింది. ఇది ఇంగ్లాండ్ అవార్డు గెలుచుకున్న వైన్ అని, దీని ధర భారత కరెన్సీలో రూ.21,000 కంటే ఎక్కువ ఉంటుందని తెలిసింది.శుభమన్ గిల్‌కు ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్ రికార్డుల నెలవుగా నిలిచింది. ఈ కుడిచేతి వాటం బ్యాట్స్‌మెన్ తన సెంచరీ, డబుల్ సెంచరీతో అనేక రికార్డులను బద్దలు కొట్టాడు. ఒకే టెస్టులో 430 పరుగులు, వన్డేలో 208 పరుగులు, టీ20లో 126 పరుగులు చేసిన క్రికెట్ చరిత్రలో ఏకైక ఆటగాడిగా గిల్ నిలిచాడు. అంతేకాకుండా ఒకే టెస్టులో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాట్స్‌మెన్‌గా శుభమన్ గిల్ నిలిచాడు. కెప్టెన్‌గా శుభమాన్ గిల్ చేసిన 269 పరుగుల ఇన్నింగ్స్ ఒక భారతీయ కెప్టెన్‌కు ఇదే అతిపెద్ద ఇన్నింగ్స్. ఒకే టెస్టులో 250, 150 కంటే ఎక్కువ పరుగులు చేసిన ఏకైక ఆటగాడిగా గిల్ రికార్డు సృష్టించాడు. స్పష్టంగా, గిల్‌కు రెండో టెస్టు చాలా విధాలుగా స్పెషల్ అనే చెప్పాలి. ఇప్పుడు లార్డ్స్ టెస్టులో కూడా గిల్ నుంచి ఆయన అభిమానులు మరో మంచి ప్రదర్శన ఆశిస్తున్నారు.



# 58 ఏళ్ల రికార్డును చెరిపేసిన టీమిండియా

తొలి టెస్టు మ్యాచ్‌ను కోల్పోయిన భారత క్రికెట్ జట్టు రెండో మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. భారీ స్కోర్ చేసిన టీమిండియా ప్రత్యర్థిని దీటుగా ఎదుర్కొని అతి తక్కువ స్కోర్‌కు పరిమితం చేసి భారీ విజయాన్ని అందుకుంది. ఈ విజయంతో 58 ఏళ్ల రికార్డును శుభమన్ గిల్ జట్టు తిరగరాసింది. ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో 336 పరుగుల తేడాతో టీమిండియా చారిత్రక విజయం సాధించింది. చివరి రోజు వరకు సాగిన ఈ మ్యాచ్‌లో భారత్ అద్భుతంగా రాణించి ఎడ్జ్‌బాస్టన్‌లో తొలి విజయం అందు కుంది. యువ కెప్టెన్ శుభమన్ గిల్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. రికార్డు విజయం సాధించిన భారత జట్టు ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను 1-1తో సమం చేసింది. మూడో టెస్ట్ జూలై 10వ తేదీ నుంచి లార్డ్స్ మైదానంలో జరగనుంది.608 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో ఆదివారం 72/3 స్కోర్ వద్ద చివరి రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లండ్ పోరాడలేకపోయింది. 271 పరుగుల వద్ద ఆలౌటైంది. బుమ్రా స్థానంలో వచ్చిన ఆకాశ్‌దీప్ (21.2-2-99-6) సంచలన ప్రదర్శన చేయడంతో ఇంగ్లండ్ బ్యాటర్లు మైదానంలో నిలబడలేకపోయారు. తొలిసారి ఐదు వికెట్లు తీసి ఆకాశ్‌దీప్ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. తొలి ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు పడగొట్టిన ఆకాశ్‌దీప్ రెండో టెస్టులో మొత్తంగా 10 వికెట్లు తీయడం విశేషం. మిగతా బౌలర్లలో సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ తలా ఒక్కో వికెట్ తీశారు. ఆఖరి రోజు మ్యాచ్‌ను డ్రాగా చేసుకోవాలని జేమీ స్మిత్ (88) తీవ్రంగా ప్రయత్నించినా అతడి ప్రయత్నాలు విఫలమయ్యాయి.'

# కుల్దీప్ యాదవ్‌ను తుది జట్టులోకి తీసుకోవాలి

**- ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మైఖేల్ క్లార్క్**

టీమిండియా విజయం సాధించాలంటే స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను తుది జట్టులోకి తీసుకోవాలని ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మైఖేల్ క్లార్క్ సూచించాడు. కుల్దీప్ యాదవ్ టీమిండియాకు ఎక్స్ ఫ్యాక్టర్‌గా మారుతాడని చెప్పాడు. తన యూట్యూబ్ చానెల్ వేదికగా భారత తుది జట్టు గురించి మాట్లాడిన మైఖేల్ క్లార్క్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.'భారత స్పిన్ విభాగంలో రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ బ్యాట్‌తో అద్భుత ప్రదర్శన కనబర్చారు. రెండో ఇన్నింగ్స్‌లో చెరో వికెట్ పడగొట్టారు. అయితే కుల్దీప్ యాదవ్ లేకుండా టీమిండియాకు 20 వికెట్ల పడగొట్టే సామర్థ్యం ఉందా కుల్దీప్ యాదవ్ టెస్ట్ మ్యాచ్ ఆడేందుకు సిద్ధంగా ఉన్నాడనుకుంటున్నా. అతను తుది జట్టులోకి వస్తే ఎక్స్ ఫ్యాక్టర్‌గా మారుతాడనేది నా అంచనా. రెండో టెస్ట్‌లోనే అతనికి అవకాశం దక్కుతుందని భావించా.'అని మైఖేల్ క్లార్క్ తెలిపాడు.పేస్ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి విషయంలో టీమిండియా మేనేజ్‌మెంట్ ఏం చేస్తుందో ఆసక్తికరంగా ఉందని క్లార్క్ తెలిపాడు. 'నితీష్ కుమార్ రెడ్డి ఏం చేస్తారో అతన్ని



కొనసాగిస్తారా పక్కనబెడుతారా చాలా ఆసక్తికంగా ఉంది. రెండో టెస్ట్‌లో అతను అంచనాలను అందుకోలేకపోయాడు. కానీ ఆస్ట్రేలియా గడ్డపై అతని సత్తా ఏంటో మనమంతా చూశాం.అతను జట్టుకు కావాల్సిన పరుగులు చేయడంతో పాటు కావాల్సిన ఓవర్లు బౌలింగ్ చేయగలడు. కానీ ప్రస్తుతం టీమ్‌మేనేజ్‌మెంట్ అతని గురించి సమాలోచనలు చేస్తుంది. బుమ్రా రీఎంట్రీ ఇవ్వనున్నాడు కాబట్టి బౌలింగ్ విభాగంలో ప్రసిధ్ కృష్ణపై వేటు పడవచ్చు. బుమ్రా కోసం అతన్ని తుది జట్టు నుంచి తప్పించవచ్చు.'అని మైఖేల్ క్లార్క్ పేర్కొన్నాడు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# ట్రైన్ నుంచి దూకి చనిపోవాలనుకున్నా

## : మృణాల్ ఠాకూర్



'సీతారామం' చిత్రంతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన నటి మృణాల్ ఠాకూర్, తన కెరీర్ తొలినాళ్లలో ఎదుర్కొన్న తీవ్రమైన కష్టాల గురించి సంచలన విషయాలు వెల్లడించారు. ఒకప్పుడు అవకాశాలు లేక తీవ్రమైన డిప్రెషన్‌తో బాధపడ్డానని, ఆ సమయంలో ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు కూడా వచ్చాయని ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.సినీ రంగంలోకి అడుగుపెట్టిన కొత్తలో అవకాశాల కోసం ఎన్నో ఇబ్బందులు పడ్డానని మృణాల్ గుర్తుచేసుకున్నారు. ఆ ఒత్తిడి తట్టుకోలేక ఒకానొక దశలో లోకల్ ట్రైన్ నుంచి దూకి ప్రాణాలు తీసుకోవాలని కూడా అనుకున్నట్లు ఆమె చెప్పుకొచ్చారు. "అలాంటి తీవ్రమైన ఆలోచన వచ్చినప్పుడు ఒక్కసారిగా నా తల్లిదండ్రుల ముఖాలు గుర్తొచ్చాయి. వారిని తలుచుకుని ఆ నిర్ణయాన్ని విరమించుకున్నాను" అని మృణాల్ భావోద్వేగంగా తెలిపారు.
కెరీర్‌ను టీవీ సీరియల్స్‌తో ప్రారంభించిన మృణాల్ ఠాకూర్, 'కుంకుమ భాగ్య'తో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆ తర్వాత హిందీలో 'సూపర్ 30', 'జెర్సీ' వంటి చిత్రాలతో నటిగా నిరూపించుకున్నారు. అయితే, 'సీతారామం' సినిమా ఆమె కెరీర్‌ను పూర్తిగా మార్చేసింది. ఈ సినిమాతో ఆమె తెలుగులో స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు. ప్రస్తుతం ఆమె చేతిలో తెలుగు, హిందీ భాషల్లో కలిపి అరడజనుకు పైగా ప్రాజెక్టులు ఉన్నాయి. తెలుగులో అడివి శేష్ హీరోగా నటిస్తున్న 'డెకాయిట్' చిత్రంలో ఆమె కథానాయికగా నటిస్తున్నారు. ఈ చిత్రం డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రానుంది.ఒకప్పుడు తీవ్రమైన మానసిక వేదన అనుభవించిన మృణాల్, ఇప్పుడు వరుస విజయాలతో స్టార్‌గా రాణించడం ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తోందని ఆమె అభిమానులు అంటున్నారు.

# మళ్లీ బుల్లితెరపై మెరవబోతున్న స్మృతిఇరానీ

కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ నాయకురాలు స్మృతి ఇరానీ మళ్లీ కెమెరా ముందుకు రానున్నారు. ఒకప్పుడు దేశవ్యాప్తంగా టీవీ ప్రేక్షకులను ఉర్రూతలూగించిన 'క్యోంకి సాస్ భీ కభీ బహూ థీ' సీరియల్‌లో తన ఐకానిక్ పాత్ర 'తులసి'గా ఆమె పునరాగమనం చేస్తున్నారు. రాజకీయాల్లోకి ప్రవేశించక ముందు స్మృతి ఇరానీకి టీవీ నటిగా అపారమైన కీర్తిప్రతిష్ఠలు తెచ్చిపెట్టిన పాత్ర ఇదే కావడం విశేషం.ఈ సీరియల్‌కు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను తాజాగా విడుదల చేశారు. ఇందులో స్మృతి ఇరానీ మెరూన్ రంగు జరీ పట్టు చీరలో, నుదుటన పెద్ద సైజు ఎర్ర బొట్టు, మంగళసూత్రం, బంగారు ఆభరణాలతో అచ్చం పాత తులసి పాత్రను గుర్తుచేసేలా కనిపించారు. 2000 నుంచి 2008 వరకు ప్రసారమైన ఈ సీరియల్, ఏడేళ్ల పాటు అత్యధిక రేటింగ్స్‌తో నెంబర్ వన్ స్థానంలో నిలిచి రికార్డు సృష్టించింది. ఇప్పుడీ సీరియల్ పార్ట్-2 వస్తోంది.గతంలో 'వుయ్ ద వుమెన్' షోలో బరా? దత్, కరణ్ జోహార్‌తో మాట్లాడుతూ స్మృతి ఇరానీ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. వాస్తవానికి 2014లోనే ఈ సీరియల్‌లో నటించడానికి తాను ఒప్పందం చేసుకున్నానని, అయితే అదే సమయంలో పార్లమెంటుకు ఎన్నికై, కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయాలని పీఎంవో నుంచి పిలుపు రావడంతో ఆ ఒప్పందాన్ని రద్దు చేసుకోవాల్సి వచ్చిందని తెలిపారు. "టీవీ, సినిమాల్లో నటించడం కన్నా దేశానికి సేవ చేయడం గొప్పది" అని దివంగత నటుడు రిషి కపూర్ తనకు సలహా ఇచ్చారని ఆమె ఆనాటి సంఘటనను గుర్తుచేసుకున్నారు. పదేళ్ల విరామం తర్వాత, ఇప్పుడు మళ్లీ అదే పాత్రతో ప్రేక్షకులను పలకరించేందుకు స్మృతి ఇరానీ సిద్ధమయ్యారు.





## 'కాంతార' ఫ్యాన్స్ గెట్ రెడీ..

# ప్రీక్వెల్ రిలీజ్

రిషబ్ శెట్టి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'కాంతార'. 2022లో వచ్చిన ఈ సినిమా బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. అయితే ఈ సినిమాకు ప్రీక్వెల్ 'కాంతారా ఛాప్టర్ 1' (కాంతారకు పూర్వం జరిగిన కథ) రానుందని చాలా కాలం క్రింద ప్రకటించారు. కానీ, చిత్రానికి సంబంధించి ఇప్పటివరకూ ఎలాంటి అప్‌డేట్ రాలేదు. తాజాగా రిషబ్ శెట్టి పుట్టినరోజు సందర్భంగా కాంతార ఛాప్టర్ 1 సినిమా అప్‌డేట్‌ని ఇచ్చారు. ఈ సినిమాకు సంబంధించిన కొత్త పోస్టర్‌ని విడుదల చేశారు. పోస్టర్‌లో యోధుడిగా రిషబ్ మనకి కనిపిస్తున్నారు.
"ఇతిహాసాలు పుట్టిన చోట గర్జనలు ప్రతిధ్వనిస్తాయి. 'కాంతార'తో లక్షలాది మందిని కదిలించిన కళాఖండానికి ఇది ప్రీక్వెల్. ఈ చిత్రం వెనుక ఉన్న శక్తికి పుట్టినరోజు శుభాకాంక్షలు. అక్టోబర్ 2న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. పురాణానికి నాంది. హృదయాలను కదిలించే కథకు తిరిగి స్వాగతం" అని పోస్టర్‌కి క్యాప్షన్ జత చేసింది. దీంతో ఈ సినిమా విడుదల వాయిదా పడుతుంది అనే వార్తలకు చెక్ పెట్టింది చిత్ర యూనిట్. రిషబ్ స్వయంగా దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాని హొంబలే ఫిల్మ్స్ సంస్థ నిర్మిస్తోంది. కదంబుల కాలంలో జరిగే కథాంశంతో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు

# సెట్స్ పైకి పూరీ -విజయ్ సేతుపతి చిత్రం

టాలీవుడ్ డైనమిక్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్, కోలీవుడ్ స్టార్ హీరో 'మక్కల్ సెల్వన్' విజయ్ సేతుపతి కాంబినేషన్‌లో రాబోతున్న కొత్త సినిమా చిత్రీకరణ సోమవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది.ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఈ ప్రాజెక్ట్ ఎట్టకేలకు సెట్స్‌పైకి వెళ్లడంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఈ చిత్రంలో విజయ్ సేతుపతికి జోడీగా సంయుక్త మీనన్ నటిస్తున్నారు.ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ పూరి కనెక్ట్స్ అధికారికంగా ప్రకటించింది. సెట్స్‌లో తీసిన కొన్ని ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకుంది. "మా అసలైన ప్రయాణం ఈరోజు హైదరాబాద్ సెట్‌లో మొదలైంది. రెగ్యులర్ షూటింగ్ జరగబోతోంది. విజయ్ సేతుపతి, సంయుక్త మీనన్‌లపై కీలక




సన్నివేశాలు చిత్రీకరిస్తున్నాం" అని చిత్రబృందం పేర్కొంది. విడుదల చేసిన ఫోటోలలో సంయుక్త మీనన్ లంగా ఓణీలో సంప్రదాయబద్ధంగా కనిపించి ఆకట్టుకున్నారు. నిర్మాత చార్మీ కౌర్ కూడా సెట్స్‌లో చురుగ్గా పాల్గొంటూ సందడి చేశారు.పూరి జగన్నాథ్, చార్మీ కౌర్ కలిసి పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తెలుగు, తమిళంతో పాటు హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్-ఇండియా స్థాయిలో విడుదల చేయనున్నారు. ఈ సినిమాలో స్టార్ నటి టబు విలన్‌గా నటిస్తుండగా, శాండల్‌వుడ్ నటుడు దునియా విజయ్, రాధికా ఆప్టే ముఖ్య పాత్రలు పోషిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి 'బెగ్గర్' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

# నన్ను శాశ్వతంగా భరించలేరు



యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ రెజీనా తెలుగు ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు దక్కించుకుంది. చెన్నైకి చెందిన ఈ ముద్దుగుమ్మ తెలుగుతో పాటు తమిళంలోనూ పలు చిత్రాల్లో నటించి ఆడియెన్స్‌లో స్పెషల్ ఇమేజ్‌ను సొంతం చేసుకుంది.. టాలీవుడ్ ద్వితీయ శ్రేణి హీరోలతో నటించి మెప్పించింది. సోషల్ మీడియాలోనూ రెజీనా ఎంతో యాక్టివ్‌గా కనిపిస్తూ ఉంటుంది. ఇటీవల ఇంటర్వ్యూల్లోనూ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేస్తున్నది.కాగా తాజాగా తనకు పెళ్లిపై ఉన్న అభిప్రాయాన్ని పంచుకుంది. తన విషయంలోనూ పెళ్లి సెట్ అవ్వదని చెబుతూ షాకింగ్ కామెంట్స్ చేసింది. "ఎలాంటి మగవారైనా నన్ను శాశ్వతంగా భరించలేరు. నేను లైఫ్ లాంగ్ కమిట్‌మెంట్స్ ఇవ్వాలని ఇప్పుడు అనుకోవడం లేదు. కానీ డేటింగ్ వరకు అయితే ఓకే' అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఆమె కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక ప్రస్తుతం రెజీనా తమిళంలో రెండు చిత్రాలు మూక్తి అమ్మన్ 2, ఫ్లాష్ బ్యాక్, హిందీలో సెక్షన్ 108 వంటి చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది.

# చిరంజీవి సినిమాలో నటిస్తున్నాను..

## కన్ఫామ్ చేసిన వెంకటేష్

సక్సెస్‌ఫుల్ దర్శకుడు అనిల్ రావిపూడితో మెగాస్టార్ చిరంజీవి సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. 'మెగా 157' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ సినిమా షూటింగ్ జరుగుతోంది. ఈ సినిమాలో చిరు.. తన అసలు పేరైన శివ శంకర్ వరప్రసాద్‌గా కనిపించనున్నారు. ఈ చిత్రంలో నయనతార హీరోయిన్. అయితే ఈ సినిమాలో విక్టరీ వెంకటేష్ నటిస్తున్నారని వార్తలు వచ్చాయి. అయితే ఆ వార్తను వెంకటేష్ కన్ఫామ్ చేశారు. అమెరికాలో జరుగుతున్న 'నాట్స్ 2025'లో వెంకీ మామ సందడి చేశారు. ఈ సందర్భంగా ఆయన తన సినిమాలకు సంబంధించిన విశేషాలను పంచుకున్నారు.ప్రస్తుతం త్రివిక్రమ్‌తో ఓ సినిమా చేస్తున్నానని చెప్పిన వెంకటేష్.. చిరంజీవి సినిమాలో అతిథి పాత్రలో నటిస్తున్నానని వెల్లడించారు. ఈ చిత్రంలో తన పాత్ర చాలా ఫన్నీగా, నవ్వులు పూయించేలా ఉంటుందని అన్నారు. అలాగే మీనాతో కలిసి దృశ్యం 3 సినిమా చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది అనిల్ రావిపూడితో కలిసి 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో హిట్ కొట్టామని.. మళ్లీ మేమిద్దరం కలిసి రాబోతున్నట్లు స్పష్టం చేశారు. తన స్నేహితుడితో కలిసి మరో భారీ ప్రాజెక్టులో నటిస్తున్నానని, ఆయన తెలుగులో పెద్ద స్టార్ అని వెంకీ మామ తెలిపారు.

